DATE: 23-02-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 2
సంచిక(Issue) : 240
పేజీలు - 10
వెల: రూ 5/-

prajamantalu.com

బుధవారం 23 ఫిబ్రవరి, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



భద్రాద్రిలో ఏప్రిల్ 2నుంచి బ్రహ్మోత్సవాలు
10న శ్రీసీతారామచంద్ర స్వామివారి కళ్యాణం

5లో



పార్టీలో క్రమశిక్షణా రాహిత్యాన్ని సహించం
కేసీఆర్‌కు రాజకీయ పతనం తప్పదు

5లో

## క్లాసుల్లో హిజాబ్‌కు అనుమతి లేదు

విద్యాసంస్థల్లో ఎలాంటి ఆంక్షలు లేవు

హైకోర్టుకు నివేదించిన కర్నాటక ప్రభుత్వం



బెంగళూరు,ఫిబ్రవరి22: పాఠశాలలు, కళాశాలల ప్రాంగణాల్లో విద్యార్థినులు హిజాబ్ ధరించడంపై ఎటువంటి ఆంక్షలు లేవని కర్ణాటక ప్రభుత్వం మంగళవారం హైకోర్టుకు తెలిపింది. కేవలం తరగతి గదుల్లో తరగతులు జరిగే సమయంలో మాత్రమే యూనిఫాం పాటించాలని చెప్పింది. ఈ వివాదంపై దాఖలైన పిటిషన్లపై ఎనిమిదో రోజు విచారణ సందర్భంగా ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ ప్రభులింగ్ నవడ్గి వాదనలు వినిపించారు. భారత రాజ్యాంగంలోని అధికరణ 19 ప్రకారం హిజాబ్ ధరించే హక్కు ఉందని, ఈ హక్కుపై అధికరణ 19(2) ప్రకారం

- మిగతా 2లో

## మోదీతో చర్చలు జరుపుతాం

ఇరు దేశాల మధ్య విభేదాలు పరిష్కరించుకుంటాం

మోదీతో టెలివిజన్ చర్చలు జరపాలనుకుంటున్నాం

భారత్‌తో వాణిజ్య బంధం బలపడాలన్న ఆకాంక్ష

పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కీలక వ్యాఖ్యలు



ఇస్లామాబాద్,ఫిబ్రవరి22: భారత్–పాకిస్తాన్ మధ్యనున్న వివాదాలకు స్వస్తి చెప్పి ఇరు దేశాల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పాలని, అందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీతో టీవీ ఇంటర్వ్యూలో పాల్గొనాలని ఉందని పాకిస్తాన్ ప్రధానమంత్రి ఇమ్రాన్ కాన్ సోమవారం వెల్లడించారు. పాక్‌పై భారత్‌కు ఎలాంటి అభిప్రాయం ఉన్నప్పటికీ ఇరు దేశాల మధ్య సానుకూల వాతావరణం కోసం తాము ప్రయత్నిస్తామని ఆయన స్పష్టం చేశారు. రష్యా టుడేకి సోమవారం

- మిగతా 2లో



నేడు మల్లన్న సాగర్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించనున్న

# సిఎం కేసీఆర్

కాళేశ్వరం ఎత్తిపోతల్లో మరో భారీ ప్రాజెక్టుగా ఆవిష్కృతం

తొలుత 17 టిఎంసిల నీటిని నిల్వచేసే సామర్థ్యం

2023 జూన్ నాటికి 50టిఎంసీల నీటి నిలువకు అవకాశం

1,25,000 ఎకరాల ఆయకట్టుకు నీరందించేలా ప్రణాళిక

సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి హరీష్ రావు

సిద్ధిపేట,ఫిబ్రవరి22: కాళేశ్వరం ఎత్తిపోతల్లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మల్లన్న సాగర్‌ను సిఎం కెసిఆర్ బుధవారం ప్రారంభించనున్నారు. ఇప్పటికే ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయ్యింది. మల్లన్న సాగర్ నిర్మాణంతో సిద్ధిపేట జిల్లా ప్రజలకు వరం కాబోతున్నది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో అంతర్భాగంగా కొమరవెల్లి మల్లన్న సాగర్ జలాశయం నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ నెల 23న బుధవారం మల్లన్న సాగర్ జలాశయంలోకి అధికారికంగా నీటివిడుదలను ప్రారంభించనున్నారు. కెసిఆర్ మానస పుత్రికగా భావించే కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో మెగా కృషి ఫలించింది. నిర్ణీత లక్ష్యాల కంటే ఎంతో ముందుగానే పనులు పూర్తవుతుండటంతో సాగు, తాగునీటి అవసరాలకు ఢోకాఉండదు. మల్లన్న సాగర్‌లో ఈ సీజన్‌కు మొత్తం 17టిఎంసీల నీటిని నిల్వ చేయనున్నారు. 2023 జూన్ నాటికి

- మిగతా 2లో

# రష్యాతో తేల్చుకుంటాం

## శాంతిని కోరుకుంటున్నాం

దౌత్య సంబంధాలను తెంచుకునే అంశాన్ని పరిశీలిస్తున్నాం

'నార్డ్ స్ట్రీమ్ 2' ప్రాజెక్టును నిలిపివేయండి

రష్యాతో ఎటువంటి పర్యవసానాలకైనా ఉక్రెయిన్ సిద్ధం

ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొడిమిర్ జెలెన్‌స్కీ వెల్లడి

ఉక్రెయిన్ విలీనానికి సన్నాహాలు చేస్తున్న రష్యా

డొనెట్స్క్, లుహాన్స్క్‌లను స్వతంత్ర దేశాలుగా ప్రకటన

పుతిన్ ప్రకటనపై అమెరికా, యుకే ఆగ్రహం

రష్యాపై ఆంక్షలు విధింపు



కీవ్,ఫిబ్రవరి22: 'నార్డ్ స్ట్రీమ్ 2' పైపులైన్ ప్రాజెక్టును వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేసింది. అనంతరం ఎదురయ్యే ఎటువంటి పర్యవసానాలకైనా ఉక్రెయిన్ సిద్ధంగా ఉందని ఉద్ఘాటించింది. వేర్పాటువాద ప్రాంతాలకు స్వతంత్ర హోదా కల్పిస్తూ రష్యా నిర్ణయం తీసుకోవడాన్ని ఉక్రెయిన్ తీవ్రంగా పరిగణిస్తోంది. ఆ రెండు ప్రాంతాలతో తమకు ఎలాంటి సంబంధం లేదన్న ఉక్రెయిన్.. వీటికి ప్రతిస్పందనగా రష్యాతో దౌత్య సంబంధాలను తెంచుకునే అంశాన్ని పరిశీలిస్తున్నామని పేర్కొంది. 'ఉక్రెయిన్, రష్యా మధ్య సంబంధాలను తెంచుకునే అంశాన్ని పరిశీలించాలంటూ మా విదేశాంగ మంత్రిత్వశాఖ నుంచి ఓ విజ్ఞప్తి వచ్చింది. దీనిని పరిశీలనలోకి తీసుకున్నాం. ఇదే అంశంపై వెంటనే కసరత్తు ప్రారంభిస్తాం' అని తాజాగా జరిగిన విలేకరుల సమావేశంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొడిమిర్ జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ఇక ఉక్రెయిన్‌పై భారీ సైనిక దాడి జరిపేందుకు క్రెమ్లిన్ ఇప్పటికే ఆ కుట్రకు అడుగులు వేస్తోందని.. ఇందుకు వేర్పాటువాద ప్రాంతాలకు స్వతంత్ర హోదా కల్పించడమే తొలి అడుగు అన్నారు. ఈ నేపథ్యంలో జర్మనీకి గ్యాస్ సరఫరా చేసేందుకు రష్యా నిర్మించిన 'నార్డ్ స్ట్రీమ్ 2' ప్రాజెక్టును పూర్తిగా నిలిపివేయాలని వొలొడిమిర్ జెలెన్‌స్కీ డిమాండ్ చేశారు. ఇక అంతకుముందు దేశ ప్రజలనుద్దేశిస్తూ ఉక్రెయిన్ అధ్యక్షుడు

- మిగతా 2లో

## తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త

2 నెలల పీఆర్సీ బకాయిలు విడుదలకు గ్రీన్ సిగ్నల్

మే నుంచి 18 వాయిదాల్లో చెల్లింపు

ఉత్తర్వులు జారీ చేసిన ఆర్థిక శాఖ

హైదరాబాద్,ఫిబ్రవరి22: తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. 2 నెలల పీఆర్సీ బకాయిలు చెల్లింపునకు ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 2022 మే నుంచి 18 వాయిదాల్లో పీఆర్సీ బకాయిలను చెల్లించనుంది. ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన రెండు నెలల పీఆర్సీ బకాయిలను మే నుంచి 18 వాయిదాల్లో చెల్లించనున్నారు. 2021 ఏప్రిల్, మే నెలలకు

- మిగతా 2లో

## వీఆర్వోలను ఆదుకోండి

కట్టుబానిసల్లా వీఆర్వోలు

కేసీఆర్‌కు రేవంత్ లేఖ

హైదరాబాద్,ఫిబ్రవరి 22:తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ తరహాలో మాటల తూటాలు పేలుతుంటాయి. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కేసీఆర్ పాలనపై మండిపడుతున్నారు. తాజాగా ముఖ్యమంత్రి కేసీఆర్ కు రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. మీ ప్రభుత్వంలో వీఆర్ఓల పరిస్థితి కట్టు బానిసల కంటే హీనంగా తయారైందన్నారు రేవంత్. గొడ్డు చాకిరీ చేయించుకుని. వాళ్ల హక్కులను కాలరాస్తున్నారని రేవంత్ మండిపడ్డారు. చాలీ చాలని జీతాలు . ఏళ్ల తరబడి ప్రమోషన్లు లేక

- మిగతా 2లో

## భాజపాతో సంబంధాలు తెంచుకోండి

- రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేస్తాం!
- విపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటిస్తాం!
- నితీష్‌కు నవాబ్ మాలిక్ ఆఫర్

కేరళ,ఫిబ్రవరి22: జనతాదళ్(యునైటెడ్) పార్టీ అధినేత, బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌ను.. భాజపాతో సంబంధాలు తెంచుకుంటే ఆయనను రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసే అంశాన్ని పరిశీలిస్తామని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్సీపీ) అధికార ప్రతినిధి నవాబ్ మాలిక్ అన్నారు. "విపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా నితీశ్ పేరును



- మిగతా 2లో

## ప్రజానాడి



## రసవత్తరంగా యూపీ ఎన్నికలు

నేడు నాలుగో విడత పోలింగ్

5లో

సర్వం సిద్ధం చేసిన ఎన్నికల సంఘం



## మణిపూర్ అభివృద్ధికి బాటలు వేశాం

- డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతో వేగంగా అభివృద్ధి
- మరో 25 ఏళ్లకు ఇది పునాది కానుంది
- కాంగ్రెస్ పాలనలో అసమానత్వం రాజ్యమేలింది
- ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ
- కాన్వాయ్ ఆపి జైభారత్ అన్నప్రజలు



ఇంఫాల్,ఫిబ్రవరి22: మణిపూర్ రాష్ట్రాభివృద్ధికి బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం చేసిన కృషితో ఇప్పుడు రాష్ట్రం అన్నిరంగాల్లో దూసుకుని పోతోందని ప్రధాని మోడీ అన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాలతో అనుసంధానం జరిగిందన్నారు. మణిపూర్‌లోని హైన్‌గాంగ్ నియోజకవర్గంలో మంగళవారం జరిగిన ఎన్నికల ర్యాలీని ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తూ, రాష్ట్రంలో బీజేపీ మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని అన్నారు. గత ఐదేళ్లలో మణిపూర్ సర్వతోముఖాభివృద్ధికి బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం పనిచేసింది. బీజేపీ సుపరిపాలనను, సత్సంకల్పాన్ని మీరు చూశారు. మరో 25 ఏళ్ల భవిష్యత్తుకు బీజేపీ బాటలు వేసిందని మోదీ అన్నారు. ఈ అభివృద్ధి ఇలాగే

- మిగతా 2లో

## క్లాసుల్లో హిజాబ్‌కు
# అనుమతి లేదు

మొదటిపేజీ తరువాయి..

ఆంక్షలు విధించవచ్చునని తెలిపారు. ప్రస్తుత కేసులో విద్యా సంస్థల లోపల సమంజసమైన ఆంక్షలను రూల్ 11 విధిస్తోందని చెప్పారు. ఇది సంస్థాగత క్రమశిక్షణకు లోబడి ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ ఫరూఖీ తీర్పును ప్రస్తావించారు. ఇస్లాం మతాన్ని ఆచరించేందుకు మసీదు ముఖ్యమైనది కాదని, నమాజ్‌ను ఎక్కడైనా చేయవచ్చునని, ఆరుబయట కూడా నమాజ్ చేయవచ్చునని ఈ తీర్పులో చెప్పారని తెలిపారు. అయితే దీనిని రాజ్యాంగం నిషేధించలేదన్నారు. మతంలో అంతర్భాగంగా, అనివార్యంగా ఉన్న ఆచారాలను పాటించేందుకు అధికరణలు 25, 26 ప్రకారం రక్షణ లభిస్తుందని ఈ తీర్పు పేర్కొందని తెలిపారు. ఓ ఆచారం మతపరమైనది కావచ్చునని, అయితే అది ఆ మతాన్ని పాటించడంలో అంతర్భాగం లేదా అనివార్యం కాకపోవచ్చునని చెప్పినట్లు తెలిపారు. విద్యా సంస్థల ప్రాంగణాల్లో హిజాబ్‌ను ధరించడంపై ఎటువంటి ఆంక్షలు లేవన్నారు. తరగతి గదుల్లో బోధన జరిగే సమయంలో మాత్రమే హిజాబ్ ధరించడంపై ఆంక్షలు ఉన్నాయన్నారు. ఈ కేసులో సంక్లిష్టతను వివరిస్తూ, ఒకవేళ హిజాబ్‌కు మతపరమైన అనుమతిని ఇస్తే, వెనువెంటనే ఆ మతాన్ని ఆచరించే మహిళలు హిజాబ్ ధరించాలనే నిర్బంధానికి గురవుతారన్నారు. నిర్బంధం విధించాలని పిటిషనర్ కోరుతున్నారని, ఇది రాజ్యాంగ విలువలకు విరుద్ధమని చెప్పారు. దీనిని తప్పనిసరి చేయకూడదన్నారు. సంబంధిత మహిళల ఇష్టానికి వదిలిపెట్టాలన్నారు. మతం ఆధారంగా ఎటువంటి వివక్ష ఉండకూడదని, ప్రైవేటు అన్‌ఎయిడెడ్ మైనారిటీ సంస్థల విషయానికొస్తే, వాటిలో యూనిఫాం కోడ్ విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవడం లేదని, నిర్ణయం తీసుకునే అవకాశాన్ని ఆయా సంస్థలకే వదిలిపెడుతోందని చెప్పారు.

## మోదీతో చర్చలు జరుపుతాం

మొదటిపేజీ తరువాయి..

ఇమ్రాన్ ఖాన్ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'నరేంద్రమోదీతో టీవీ డిబేట్లో పాల్గొనాలని ఉంది. భారత ఉపఖండంలో ఉన్న కోట్లాది మందికి ఈ డిబేట్ ఉపయోగకరంగా ఉంటుంది. భారత్ శత్రుదేశంగా మారింది. అందుకే వారితో వ్యాపారం చేయలేకపోతున్నాం. ఇరు దేశాల మధ్య సాన్నిహిత్యం పెరిగితే వ్యాపార లావాదేవీలు పెరుగుతాయి. ఇది ఇరు దేశాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని



అన్నారు. ఇమ్రాన్ వ్యాఖ్యలపై భారత విదేశాంగ శాఖ ఇప్పటి వరకు స్పందించలేదు. అయితే ఉగ్రవాదం-చర్చలు ఒకేసారి పని చేయవు. భారత్‌తో చర్చలు చేయాలనుకుంటే ఉగ్రవాదాన్ని వదిలేయాలి అని భారత్ కొద్ది రోజులుగా చెప్పుకుంటూ వస్తోంది. అలాగే కశ్మీర్‌లో పాకిస్తానీల చొరబాటులకు చెక్ పెట్టాలని భారత ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. 2008లో ముంబైలోని తాజ్ హోటల్ వద్ద జరిగిన ఉగ్రదాడి, పఠాన్‌కోట్‌లో 2016లో జరిగిన ఉగ్రదాడి అలాగే 2019లో కశ్మీర్‌లోని పుల్వామాలో జరిగిన ఉగ్రదాడుల కారణంగా భారత్, పాకిస్తాన్ మధ్య మరింత దూరం పెరిగింది. ఈ దాడులకు పాకిస్తానే కారణమనే విషయం తెలిసిందే. పుల్వామా దాడికి ప్రతిగా పాకిస్తాన్‌లోని బాలాకోట్‌పై భారత్ మెరుపు దాడులు చేసింది.

## నేడు మల్లన్న సాగర్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించనున్న
# సిఎం కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..

50టిఎంసీల నీటిని నిలువ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన రంగనాయక సాగర్ జలాశయం నుంచి వచ్చే నీటిని మల్లన్నసాగర్ జలాశయంలోకి ఎత్తిపోసేందుకు ఈ జలాశయానికి అనుబంధంగా పంప్‌హౌస్ నిర్మించారు. ఈ పంపుహౌస్ వద్ద సీఎం మీట నొక్కి గోదావరి జలాలను రిజర్వాయర్‌లోకి ఎత్తిపోసే కార్యక్రమానికి శ్రీకారం చుడతారు. 50టిఎంసిల నీటినిలువ సామర్ధంతో కూడిన మల్లన్న సాగర్ జలాశయాన్ని నిర్మించారు. ఇప్పటికే జలాశయపు నిర్మాణ పనులతోపాటు ప్రధాన కాలువ పనులు పూర్తయ్యాయి. సీఎం కేసీఆర్ మల్లన్నసాగర్ పర్యటన ఏర్పాట్లను సోమవారం రాత్రి రాష్ట్ర ఆర్ధిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పర్యవేక్షించారు. శిలాఫలకం, సభాస్థలి, పంపుహౌస్, డెలివరీ సిస్టర్న్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట జిల్లా కలెక్టర్ హన్మంతరావు, అడిషనల్ కలెక్టర్‌లు ముజామిల్‌ఖాన్, శ్రీనివాసరెడ్డి, పోలీస్ కమిషనర్ శ్వేత, ఆర్డీవోలు అనంతరెడ్డి, జయచంద్రారెడ్డి, విజయేందర్‌రెడ్డి, గజ్వేల్ ఏసీపీ రమేష్ పాల్గొన్నారు. ఇకపోతే పంట పొలాలకు నీరందించే డిస్ట్రిబ్యూటరి కాలువల పనులు చకచకా జరుగుతున్నాయి. సుమారు 17వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ జలాశయం నిర్మాణం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందుకోసం రూ.7400 కోట్లు ఖర్చు చేసింది. జలాశయం పనులను 2018లో ప్రారంభించి నిర్ణీత గడువుకంటే ఎంతో ముందుగా కేవలం రెండేళ్ల వ్యవధిలోనే పనులు పూర్తి చేశారు. 50టిఎంసిల నీటి నిలువ సామర్ధం ఉన్న ఈ జలాశయం భద్రతా ప్రామాణాల దృష్టా తొలి ఏడాది ట్రయల్ రన్‌గా 10.50టిఎంసీల నీటిని నింపారు. రాష్ట్రంలో నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరో 6.50టిఎంసీల నీటిని జలాశయం లోకి నింపే కార్యక్రమానికి ముఖ్యమంత్రి కెసిఆర్ బుధవారం నాడు శ్రీకారం చుట్టనున్నారు. దీంతో ఈ జలాశయంలో నీటి నిలువ ఈ సీజన్‌లో 17టిఎంసిలకు చేరుకోనుంది. పంటపొలాలకు సాగునీటి అవసరాలతోపాటు , హైదరాబాద్ నగర తాగునీటి అవసరాలు, నగర శివార్లలోని పారిశ్రామిక అవసరాలను తీర్చేందుకు గోదావరి జలాలను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టు ద్వారా సిద్దిపేట ,మెదక్ , సంగారెడ్డి, సిరిసిల్ల, కామారెడ్డి, నిజామాబాద్ ,మేడ్చెల్ , జనగాం, నల్లగొండ జిల్లాలకు గోదావరి జలాలు అందనున్నాయి. జలాశయం పరివాహక ప్రాంతం 75చదరపు కిలోమీటర్లు కాగా , రిజర్వాయర్ కట్ట పొడవు 22.60 కిలోమీటర్లు ఉంది. దీని ద్వారా 1,25,000 ఎకరాల ఆయకట్టుకు నీరందనుంది. రంగనాయక సాగర్ జలాశయం నుంచి విడుదలయ్యే నీటిని ప్రధాన కాలువ నుంచి మల్లన్న సాగర్ జలాశయంలోకి ఎత్తిపోసేందుకు 8 మెగా పంపులను నిర్మించారు. ఈ పంప్‌హౌస్‌కోసం 47మెగావాట్ల విద్యుత్‌ను ఉపయోగించనున్నారు. మల్లన్న సాగర్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రానున్



నేపథ్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అనుమతి ఉన్న వారికే కార్యక్రమానికి రానిస్తారు. మల్లన్నసాగర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేస్తున్న సందర్భంగా భద్రతాపరంగా తీసుకుంటున్న చర్యలకు ప్రజలు, ప్రజాప్రతినిధులు పోలీసుల సూచనలు, సలహాలు పాటించాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత ఒక ప్రకటనలో తెలియజేశారు. పాసులు ఉన్నవారు మాత్రమే మీటింగ్‌కు రావాలని తెలిపారు. బుధవారం ఉదయం నుంచి ఆంక్షలు విధించామని పేర్కొన్నారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో మార్చి 1వ తేదీ వరకు ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు నిర్వహించకూడదని పేర్కొన్నారు. అనుమతి లేకుండా, పాసులు లేకుండా, మల్లన్నసాగర్ కట్టపైకి, ప్రాజెక్టు వద్దకు, డెలివరీ సిస్టర్న్ వరకు రావడానికి ప్రజలెవరికీ అనుమతి లేదని తెలిపారు. పాసులు ఉన్నవారు మాత్రమే మీటింగ్ ప్రదేశానికి రావాలని తెలియజేశారు. వీఐపీలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తల కోసం పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేశామని తెలిపారు. సీఎం పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలను కొనసాగుతాయని తెలిపారు.


నదికి నడక నేర్పిన అపరభగీరథుడు సీఎం కేసీఆర్ : మంత్రి హరీశ్‌రావు

నదికి నడక నేర్పిన అపరభగీరథుడు సీఎం కేసీఆర్ అని మంత్రి హరీశ్‌రావు కొనియాడారు. మంగళవారం ఆయన మల్లన్న సాగర్ ప్రాజెక్టు వద్ద విలేకరులతో మాట్లాడారు. భారతదేశంలో నదిలేని చోట కట్టిన అతిపెద్ద జలాశయం మల్లన్న సాగర్, తెలంగాణ నడిగడ్డపై నిర్మించిన ప్రాజెక్టు అన్నారు. తెలంగాణలోని ఏ ప్రాంతానికైనా నీరు ఇచ్చేలా జలాశయాన్ని నిర్మించినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ స్వయంగా రూపకల్పన చేసిన ప్రాజెక్టు అని తెలిపారు. తెలంగాణలోని సగానికిపైగా జిల్లాలకు తాగు, సాగునీరు, పారిశ్రామిక అవసరాలు తీర్చేలా ప్రాజెక్ట్ నిర్మాణం జరిగిందన్నారు. తక్కువ ముంపుతో బాహుబలి ప్రాజెక్టు అని, హైదరాబాద్ %--% సికింద్రాబాద్ జంట నగరాలకు తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు నీరందుతుందన్నారు. నిర్వాసితులకు దేశంలో ఎక్కడా లేనివిధంగా గజ్వేల్ పట్టణం సమీపంలో ఆర్అండ్ఆర్ కాలనీ నిర్మించామని, నిర్వాసితుల త్యాగ ఫలితమే ప్రాజెక్టని కొనియాడారు. నిర్వాసితుల తాగ్యాలు వెలకట్టలేనివని, ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలను అందజేస్తామన్నారు. సీఎం కుటుంబ సైతం ఒకప్పుడు నిర్వాసిత కుటుంబమేనని, సీఎం కేసీఆర్‌కు వారి బాధలు తెలుసునన్నారు. న్యాయం ప్రకారం రావాల్సిన అన్ని ప్రయోజనాలను అందజేస్తామన్నారు. సమైక్య రాష్ట్రంలో ఏ కాలం చూసిన ఎండా కాలమేనని, స్వరాష్ట్ర%శీ%లో ఏ కాలం చూసిన వర్షాకాలాన్ని చూసినట్టుందని మంత్రి హరీశ్‌రావు అన్నారు.

# రష్యాతో తేల్చుకుంటాం

మొదటిపేజీ తరువాయి..

వొలొడిమిర్ జెలెన్స్కీ ప్రసంగించారు. తాము శాంతిని మాత్రమే కోరుకుంటున్నామని, అయినప్పటికీ తమ భూభాగాన్ని కోల్పోవడానికి ఎట్టిపరిస్థితుల్లోనూ సిద్ధంగా లేమని స్పష్టం చేశారు. ఈ విషయంలో తాము ఎవ్వరికీ భయపడేది లేదన్న ఆయన, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడంలో వెనకడుగు వేసేదే లేదన్నారు. ఇదిలాఉంటే, ఉక్రెయిన్, రష్యా దేశాల మధ్య ఉద్రిక్తతలపై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి అత్యవసరంగా సమావేశమైంది. ఈ సందర్భంగా అగ్రరాజ్యం అమెరికా సహా పలు దేశాలు రష్యా తీరుపై మండిపడ్డాయి. రష్యా చర్యల వల్ల ప్రపంచవ్యాప్తంగా భయానక పరిస్థితులు చోటుచేసుకునే ప్రమాదం ఉందని అమెరికా ఆందోళన వ్యక్తం చేసింది. ఇదిలావుండగా ఎప్పుడు ఎలాంటి పరిస్థితులు తలెత్తుతాయో తెలియని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రష్యా బోర్డర్‌లోకి ప్రవేశించారని ఐదుగురు ఉక్రెయిన్ సైనికులను కాల్చి చంపింది రష్యా సైన్యం. తాము ఉక్రెయిన్ పై దాడి చేయమని చెబుతూనే, ఉక్రెయిన్‌ను విలీనం చేసేకోవడానికి పావులు కదుపుతున్నారు పుతిన్. చరిత్రను సాక్ష్యంగా చూపిస్తూ ఉక్రెయిన్‌ను వీలీనం చేసుకోవడానికి సిద్ధమౌతున్నట్టు తెలస్తున్నది. ఉక్రెయిన్, రష్యాలు వేరువేరు దేశాలు కాదని, 9 శతాబ్దం నుంచి రుస్ అనే స్కాండినేవియన్ ప్రజలు చరిత్రను గుర్తుచేశారు. గతంలో క్రిమియాను ఆక్రమించుకున్న సమయంలో కూడా పుతిన్ ఇదేవిధమైన చరిత్రను గుర్తు చేసుకున్నారు. అసలు ఉక్రెయిన్ అన్నది ఒక దేశం కాదని, ఎప్పుడూ కూడా అది స్థిరంగా ఉండలేదని పుతిన్ పేర్కొన్నారు. ఇప్పటికే డాన్‌బాస్ ప్రాంతాన్ని రెండు స్వతంత్ర దేశాలుగా ప్రకటించారు. మరోవైపు నాటో ఉక్రెయిన్‌కు సపోర్ట్‌గా భారీ



సంఖ్యలు ఆయుధాలను ఉక్రెయిన్‌కు సరఫరా చేస్తున్నది. 1954 ను క్రిమియాను అప్పటి రష్యా అధ్యక్షుడు కృశ్చేవ్ ఉక్రెయిన్‌కు బహుమతిగా ఇచ్చారని చరిత్ర చెబుతున్నది. అయితే, క్రిమియాలో రష్యా భాషను మాట్లాడే ప్రజలు, రష్యా మూలాలున్న ప్రజలు అధిక సంఖ్యలో ఉన్నారు. దింతో క్రిమియాను రష్యాలో భాగమే అని చెప్పి 2014లో ఆక్రమించుకున్నారు.

కాగా ప్రత్యక్ష దాడికి ముందే రష్యా ఓ సంచలన ప్రకటన చేసింది. తూర్పు ఉక్రెయిన్ ప్రాంతంలో రష్యన్లు అధికంగా వుండి రెబల్ రీజియన్లుగా పేరుగాంచిన రెండు డొనెట్స్క్, లుహాన్స్క్ ప్రావిన్సులను స్వతంత్ర దేశాలుగా గుర్తిస్తున్నట్లు ఫిబ్రవరి 21న రష్యన్ ప్రెసిడెంట్ పుతిన్ స్వయంగా ప్రకటన చేశాడు. ఈ మేరకు డిక్రీ మీద సంతకం కూడా చేసినట్లు వెల్లడించారు. నెల రోజుల నుంచి అమెరికా, యుకే సహా నాటో దేశాలు ఉక్రెయిన్ విషయంలో దూకుడు పనికి రాదని, చర్చల ద్వారా పరిష్కారం కనుగొందామని చేసిన ప్రకటనలను పుతిన్ ఏ మాత్రం ఖాతరు చేయడం లేదని రెబల్ ప్రావిన్సులకు గుర్తింపు నివ్వడం ద్వారా నిరూపించారు. ఉక్రెయిన్ దేశానికి మూడు వైపులా సైనిక దళాలను, సాయుధ సంపత్తిని మోహరించి.. ఇక యుద్ధమే తరువాయి అన్నట్లుగా దూకుడు ప్రదర్శించిన పుతిన్.. చివరికి యుద్ధానికి ముందు నాటో దేశాలకు, మరీ ముఖ్యంగా ఉక్రెయిన్ దేశాధినేత జెలెన్స్కీకి పెద్ద షాకే ఇచ్చాడు. రెండు



© Evgeniy Maloletka/ASSOCIATED PRESS/pi

ప్రావిన్సులను స్వయం స్వతంత్ర దేశాలుగా గుర్తిస్తున్నట్లు ప్రకటించిన వెంటనే అప్పటికే ఉక్రెయిన్ దేశ తూర్పు సరిహద్దులో మోహరించిన పదాతి దళాలను ఆ రెండు ప్రావిన్సులను పంపడం ప్రారంభించాడు. ఫిబ్రవరి 22వ తేదీన ఈరకంగా ఉక్రెయిన్ భూభాగంలోకి రష్యన్ దళాలు చొచ్చుకుపోవడం ప్రారంభమైంది. రష్యా చర్యలతో ఉలిక్కి పడ్డ పాశ్చాత్య దేశాలు అమెరికా, యుకే పుతిన్ మీద అగ్గిమీద గుగ్గిలమయ్యాయి. వెంటనే చర్యలకు ఉపక్రమించాయి. అటు ఐక్యరాజ్యసమితి కూడా ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించింది. నిజానికి ఫిబ్రవరి 16వ తేదీనే రష్యా దురాక్రమణ మొదలవుతుందని అమెరికా హెచ్చరించింది. అందుకు తగినట్లే రష్యన్ సైన్యం విన్యాసాలను పదునెక్కించింది. కానీ..కారణాలేవైతేనేం ఆ రోజున రష్యా వెనక్కి తగ్గుతున్నట్లు బూటకపు ప్రకటన చేసి ఊరుకుంది. ఉక్రెయిన్ సరిహద్దులో వున్న రష్యన్ దళాలు వెనక్కి వచ్చేస్తున్నాయని పుతిన్ ప్రకటించాడు. కానీ.. ఆ ప్రకటన బూటకమేనని అమెరికా, ఉక్రెయిన్, యుకే దేశాలు వాదించాయి. అందుకు కావాల్సిన సాక్ష్యాలను చూపుతున్నట్లు కొన్ని వీడియోలను రష్యా విడుదల చేసినప్పటికీ పుతిన్ ప్రకటనను ఎవరూ నమ్మలేదు. చివరికి అమెరికా, ఉక్రెయిన్ దేశాధినేతల అనుమానమే నిజమైంది. సరిహద్దు నుంచి తమ దళాలను వెనక్కి రప్పిస్తున్నట్లు ప్రకటించిన పుతిన్.. అందుకు భిన్నంగా అదనపు దళాలను ఉక్రెయిన్ బోర్డర్‌కు పంపడం మొదలు పెట్టారు. ఫిబ్రవరి 16న రష్యా వ్యూహాత్మకంగానే వెనక్కి తగ్గినట్లు నటించిందని ఫిబ్రవరి 21న పుతిన్ చేసిన ప్రకటన నిరూపించింది. నిజానికి ఫిబ్రవరి 16 నుంచి ఉక్రెయిన్ దేశంలోని రష్యా అనుకూల తీవ్రవాద సంస్థలు, వేర్పాటు వాదులు దాడులు ప్రారంభించారు. వారిని నిలువరించడానికి ఉక్రెయిన్ మిలిటరీ రంగంలోకి దిగిన వెంటనే రష్యా తమ ప్లాన్ బీని అమల్లోకి తెచ్చింది. అందులో భాగంగానే ఉక్రెయిన్‌లోని డొనెట్స్క్, లుహాన్స్క్ ప్రాంతాలను స్వతంత్ర దేశాలుగా గుర్తిస్తున్నట్లు రష్యా ప్రకటించి అందరికీ షాకిచ్చింది. పుతిన్ ప్రకటనతో అగ్గిమీద గుగ్గిలమైన బైడెన్, బోరిస్ జాన్సన్ రష్యా మీద ఆంక్షల అస్త్రాలకు తెరలేపారు. యుకెలో పని చేస్తున్న 6 రష్యాన్ బ్యాంకులపై బ్యాన్ విధించారు. తద్వారా రష్యా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయాలని బోరిస్ జాన్సన్ వ్యూహంగా కనిపిస్తోంది. అటు అమెరికా కూడా అదే విధమైన మరిన్ని కఠినమైన ఆంక్షలను విధించేందుకు సిద్ధమవుతోంది. ఏ క్షణమైనా బైడెన్ ప్రకటన వెలువడే ఛాన్స్ కనిపిస్తోంది. పుతిన్ అనుకున్నది చేసేశాడు. ఉక్రెయిన్‌ను మూడు ముక్కలు చేసేశాడు. ఉక్రెయిన్ ఉనికినే ప్రశ్నిస్తూ ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారు పుతిన్. ఉక్రెయిన్‌లో రెండు వేర్పాటువాద ప్రాంతాలను ప్రత్యేక దేశాలుగా గుర్తిస్తూ ప్రకటన చేసింది రష్యా. పుతిన్ అనూహ్యంగా తీసుకున్న నిర్ణయంతో ఉక్రెయిన్‌కు మెయిన్ సపోర్టుగా ఉంటూ వస్తున్న అమెరికా ఖంగుతిన్నది. ఉక్రెయిన్‌ను మూడు ముక్కలు చేయడం ద్వారా వార్‌కి సైరన్ మోగించారు పుతిన్. డొనెట్స్క్, లుహాన్స్క్‌లను స్వతంత్ర దేశాలుగా ప్రకటించారు రష్యా అధ్యక్షుడు పుతిన్. వెంటనే ఆ ప్రాంతాల్లో తన సైన్యాన్ని మోహరించారు. 2014 నుంచి రెబల్స్ గుప్పిట్లో ఉన్న డొనెట్స్క్, లుహాన్స్క్ లను స్వతంత్ర దేశాలుగా గుర్తిస్తున్నట్లు ప్రకటించారు పుతిన్. రష్యా తీసుకున్న ఈ నిర్ణయమే ఇప్పుడు మంటలు రాజేస్తోంది. యుద్ధాన్ని అనివార్యం చేసేలా కనిపిస్తోంది. డొనెట్స్క్, లుహాన్స్క్.. ఈ రెండు ప్రాంతాలూ ఉక్రెయిన్ దేశంలో భాగం. కానీ, ఎన్నో ఏళ్లుగా అక్కడి రష్యన్ అనుకూల వేర్పాటు వాదులు ఇండిపెండెన్స్ కోసం పోరాడుతున్నారు. తమను స్వతంత్ర దేశాలుగా గుర్తించాలని ఫైట్ చేస్తున్నారు రెబల్స్. భౌగోళికంగా ఈ ప్రాంతాలు రష్యా బోర్డర్‌లో ఉన్నాయి. పైగా రెబల్స్ స్థావరాలన్నీ రష్యా బోర్డర్‌లో ఉన్నాయి. ఇదే, ఇప్పుడు రష్యాకు అడ్వాంటేజ్‌గా మారింది. ఉక్రెయిన్ ఆధీనంలో ఉండే డొనెట్స్క్, లుహాన్స్క్‌లను స్వతంత్ర దేశాలుగా గుర్తిస్తున్నట్లు ప్రకటించడంతో పుండు మీద కారం చల్లినట్టయ్యింది. ఉద్రిక్తతలు చల్లారాయనుకునేలోపే మళ్ళీ ఒక్కసారిగా యుద్ధ మేఘాలు కమ్మేశాయి. రష్యా నిర్ణయంపై అమెరికా ఫైరైంది. ఇది దాడికి సంకేతమంటూ ఉక్రెయిన్‌ను అలర్ట్ చేసింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడికి దిగడం ఖాయమనే నిర్ణయానికి వచ్చేసిన ఐక్యరాజ్యసమితి.. కఠినమైన ఆంక్షలు విధిస్తూ డెసిషన్ తీసుకుంది.

## తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త

మొదటిపేజీ తరువాయి..

సంబంధించిన బకాయిల చెల్లింపునకు సంబంధించి ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రెండు నెలల పీఆర్సీ బకాయిలను మేలో ఇచ్చే ఏప్రిల్ వేతనంతో పాటు ఇస్తారు. 18 వాయిదాల్లో బకాయిల చెల్లింపు ఉంటుంది. ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, సహకార సంస్థల ఉద్యోగులకు కూడా ఇదే తరహాలో చెల్లింపులు చేస్తారు. మరణించిన ఉద్యోగుల బకాయిలు వారి కుటుంబసభ్యులకు ఒకేసారి చెల్లిస్తారు.

## వీఆర్‌వోలను
# ఆదుకోండి

మొదటిపేజీ తరువాయి..

వీఆర్ఒల పరిస్థితి దుర్భరంగా ఉందన్నారు. వీఆర్ఒలకు పే స్కేల్ అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా అమలు చేయడంలేదని మండిపడ్డారు. హామీలు ఇవ్వడం తప్ప అమలు చేయాలన్న సోయి మీకు లేదన్నారు రేవంత్. శేషాద్రి కమిటీ ఓ కంటి తుడుపు చర్య అన్నారు. వీఆర్ఒలకు తక్షణం పే స్కేల్ అమలు చేయాలని రేవంత్ డిమాండ్ చేశారు. అర్హులైన వీఆర్ఒలకు పదోన్నతులు కల్పించాలని, వాళ్లకు సొంత గ్రామాలలో డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టించి ఇవ్వాలన్నారు. విధి నిర్వహణలో చనిపోయిన వీఆర్ఒల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు రేవంత్ రెడ్డి.తెలంగాణ ప్రభుత్వం వీఆర్వోల వ్యవస్థను రద్దు చేసి 16 నెలలు గడుస్తోంది. రాష్ట్రంలో విధులు లేకుండా ఐదు వేల 756 మంది వీఆర్వో లు ఖాళీగా ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన తమకు అన్యా యం జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని వీఆర్వోలు వేడుకుంటున్నారు.

## భాజపాతో సంబంధాలు
# తెంచుకోండి

మొదటిపేజీ తరువాయి..

ప్రకటించొచ్చని వార్తలు వినిపిస్తున్నాయి. అభ్యర్థి ఎంపికపై అన్ని పార్టీల నాయకులు చర్చించుకున్న తర్వాతే నిర్ణయం వెలువడుతుంది. అయితే భాజపాతో పొత్తు నుంచి బయటకు వచ్చేంతవరకు నితీశ్ పేరుపై ఎలాంటి చర్చ జరిగే అవకాశాలు లేవు. ముందు ఆయన భాజపాతో సంబంధాలు తెంచుకోవాలి. ఆ తర్వాతే ప్రతిపక్ష పార్టీల నేతలు ఆయనను అభ్యర్థిగా ప్రకటించాలా వద్దా అన్న అంశంపై చర్చ జరుపుతారు" అని నవాబ్ మాలిక్ తెలిపారు. ఇటీవల నితీశ్ కుమార్‌తో ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ భేటీ అయిన విషయం దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ భేటీలో ఎలాంటి రాజకీయ కోణం లేదని నితీశ్ కుమార్ చెప్పినప్పటికీ.. ప్రతిపక్షాల తరఫున రాష్ట్రపతి అభ్యర్థిత్వంపై చర్చించేందుకే పీకే ఆయనతో సమావేశమైనట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.



# కేసీఆర్ పక్కన ప్రకాశ్‌రాజ్
## టుక్‌డే గ్యాంగ్ అంటూ బీజేపీ విమర్శలు
## ఆయనకు ప్రాధాన్యం ఇవ్వడంపైనా సెటైర్లు

హైదరాబాద్,ఫిబ్రవరి22: ఇప్పుడు టిఆర్ఎస్ రాజకీయాల్లో నటుడు ప్రకాశ్ రాజ్ సెంట్రల్ అట్రాక్షన్‌గా మారారు. మొన్న సిఎం కెసిఆర్ ముంబై వెళ్లగా ఆయనకూడా వెన్నంటి ఉన్నారు. ప్రకాశ్ రాజ్ ముందునుంచీ మోడీని వ్యతిరేకిస్తున్నారు. దీంతో బిజెపి ప్రకాశ్‌రాజ్‌పై మండిపడుతోంది. అలాగే కెసిఆర్ వెంట వెళ్లడాన్ని కూడా జీర్ణించుకోలేక పోతున్నది. తుక్‌డే గ్యాంగ్ సభ్యుడిని మధ్యవర్తిగా పెట్టుకుని సీఎం కేసీఆర్ ముంబై వెళ్లి ముఖ్యమంత్రి ఉద్దవ్ ఠాక్రేను కలిశారని బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ విమర్శించారు. దేశ ప్రజలు వ్యతిరేకించిన ప్రకాశ్ రాజ్‌ను సిఎం కెసిఆర్ వెనకేసుకు తిరుగుతున్నారని అన్నారు. ఇలాంటి వ్యక్తిని పట్టుకుని సీఎం కేసీఆర్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తున్నారంటే.. తెలంగాణ ప్రజలు ఒక్కసారి ఆలోచించాలన్నారు. ప్రకాశ్ రాజ్, సీఎం కేసీఆర్‌తో కలవడంలో ఆంతర్యమేమిటని బీజేపీ నేత మురళీధరరావు ప్రశ్నించారు. దేశ ఐక్యతను, భారత్ సైనిక శక్తిని ప్రకాశ్ రాజ్ అవమానించారని అన్నారు. తుక్‌డే గ్యాంగ్‌కు బహిరంగంగా మద్దతు ఇచ్చిన ప్రకాశ్ రాజ్‌తో కలిసి వెళ్లడంవల్ల దేశానికి, తెలంగాణ ప్రజలకు సీఎం కేసీఆర్ ఏం సందేశమిచ్చారని మురళీధరరావు ప్రశ్నించారు. ఇదిలావుంటే సినిమాలతో పాటు రాజకీయాల్లోనూ యాక్టివ్‌గా ఉన్న ప్రకాశ్‌రాజ్‌కు సీఎం కేసీఆర్ బంపర్ ఆఫర్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతున్నది. టీఆర్ఎస్ తరపున ప్రకాశ్ రాజ్‌ను రాజ్యసభకు నామినేట్ చేసే ఆలోచనలు ఉన్నట్టు పార్టీ ముఖ్య నేతలు చెప్తున్నారు. ఇటీవలే రాజ్యసభ సభ్యుడు బండి ప్రకాశ్ తన పదవికి రాజీనామా చేసి ఎమ్మెల్సీ అయ్యారు. దీంతో ఆ సీటు ఖాళీ అయింది.

జూన్‌లో టీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, డి.శ్రీనివాస్ పదవీ కాలం ముగియనుంది. ఈ మూడు ఖాళీలకు ఒకేసారి నోటిఫికేషన్? వెలువడే అవకాశాలున్నాయి. ఈ ఖాళీల్లో ఒక సీటును ప్రకాశ్ రాజ్‌కు కేటాయించి, టీఆర్ఎస్ తరపున ఢిల్లీ రాజకీయాల్లో ఆయనకు కీలక బాధ్యతలు అప్పగిస్తారనే ప్రచారం నడుస్తున్నది. అదే ఆలోచనతో ప్రకాశ్‌రాజ్‌ను కేసీఆర్ ఎంకరేజ్ చేస్తున్నట్లు పార్టీ లీడర్లు చెప్తున్నారు. బీజేపీకి వ్యతిరేకంగా దక్షిణాదిలోని ప్రాంతీయ పార్టీలను ఏకం చేసే బాధ్యతలు కూడా ప్రకాశ్‌రాజ్‌కు అప్పగించనున్నారని అంటున్నారు. సీఎం కేసీఆర్ మహారాష్ట్ర టూర్‌లో ప్రకాశ్ రాజ్ సడన్‌ఎంట్రీ ఇవ్వడంతో పార్టీలో ఆయన రోల్‌పై టీఆర్ఎస్‌లో ఊహాగానాలు జోరందుకున్నాయి.

# ఉచితరేషన్ బియ్యం ఓటిపి లింకు పేద ప్రజలకు భారం



**కరీంనగర్ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** ఉచిత రేషన్ బియ్యం పేరుతో అమాయక ప్రజలనుండి ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో ఫోనుకు ఓటిపి తో మాత్రమే ఉచిత రేషన్ బియ్యం ఇవ్వడం వల్ల ఫోను లేని నిరుపేద ప్రజలు కష్టాలు పడుతున్నారని బామండ్ల రవీందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉచిత రేషన్ బియ్యం ఫోన్ లింకు తో కాకుండా వేలు ముద్రతో ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రోజు కూలీ పని చేసే నిరుపేదలకు నెల నెలా ఫోన్ రీఛార్జి పెనుభారమని కావున ప్రభుత్వం స్పందించి వేలుముద్రతో రేషన్ బియ్యం ఇవాలని కోరారు.

## టి.పి.డి.యూ జిల్లా అధ్యక్షుడిగా మంద దిలీప్

**జనగామ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రైవేట్ డ్రైవర్స్ యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షుడుగా మంద దిలీప్ ను నియమించినట్లు రాష్ట్ర యూనియన్ కమిటీ, రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వెంకన్న అన్నారు. యూనియన్ అధ్వర్యంలో



జనగామ చౌరస్తాలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర పూలమాల వేశారు. అనంతరం దిలీప్ మాట్లాడుతూ.... తమకు జనగామ జిల్లా అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చిన వెంకన్నకు, ఎండపల్లి సన్ని కి ధన్యవాదాలు తెలిపారు. ప్రైవేట్ డ్రైవర్స్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ, తన పదవికి న్యాయం చేకూరు స్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ మెంబర్ ఎండి సిరాజ్, సాగర్, గండి అనిల్, వేణు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి వ్యాస రచన పోటీల్లో 'తేజ'కు ప్రథమ బహుమతి



**జనగామ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** ఐసిఎఫ్ఎఐ లా యునివర్సిటీ, హైద్రాబాద్ అధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జాతీయ స్థాయి వ్యాసరచన పోటీల్లో "మన దైనందిన జీవితంలో మాతృభాష" పాత్ర అనే అంశంపై రాసిన వ్యాసానికి జనగామ జిల్లాకు చెందిన గుడికందుల తేజ కు ప్రథమ బహుమతి లభించింది. ప్రథమ బహుమతి కింద తేజకు రూ. 1500 నగదు, ప్రశంస పత్రం అందజేస్తారు. బహుమతి రావడం పట్ల జనగామ కవులు, కళాకారులు హర్షం వ్యక్తం చేశారు.

## ఫుట్ బాల్ కోర్టుకు శంకుస్థాపన మేయర్ సునీల్ రావు

**కరీంనగర్ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** కరీంనగర్ పట్టణంలోని స్పోర్ట్స్ స్కూల్ గ్రౌండ్ లో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ఫుట్బాల్ కోర్టుకు శంకుస్థాపన



చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.... స్పోర్ట్స్ పాఠశాలలో చదువు కునే విద్యార్థులకు అన్ని రకాల క్రీడా మైదానాలు ఏర్పాటు చేస్తామని, విద్యార్థులు జాతీయ స్థాయిలో పోటీలలో గెలుపొందే విధంగా సకల సౌకర్యాలు ఉండాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల అవరణలో ఏర్పాటు చేసిన సింథటిక్ రన్నింగ్ ట్రాక్ ను మేయర్ సునీల్ రావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ జంగిలి ఐలేందర్ యాదవ్ డీఎస్డిఓ రాజవీర్ మరియు మున్సిపల్ అధికారులు, స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన గెల్లు శ్రీనివాస్ యాదవ్

జగిత్యాల ఫిబ్రవరి 22 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లాలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనడానికి విచ్చేసిన టిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉమ్మడి కరీంనగర్ ఎమ్మెల్సీ ఎల్. రమణ ను టిఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ. ఆరిఫ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కలిశారు.



సోమవారం రాత్రి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ క్యాంపు కార్యాల యంకు విచ్చేశారు. ఈసందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి పదం తిరుపతి, పట్టణ ఉపాధ్యక్షుడు జయంత్ నేత, వెంకటేష్, అరుముల్లా ప్రసాద్, ఐతే రమేష్, సల్మాన్, జగన్, సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఆడబిడ్డకు పుస్తెమట్టెలు అందించిన ముక్కెర

**నర్మెట్ట ఫిబ్రవరి22 (ప్రజామంటలు):** మండలంలోని దొంగల చెలిమి తండాలో నిరుపేద కుటుంబానికి చెందిన భూక్య భూబులమ్మా- కి.శే. సాయిరాం దంపతుల కూతురు కవిత వివాహానికి సామాజిక సేవాకర్త, బీజేపీ రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతి రెడ్డి విరాళంగా అందించిన పుస్తె మట్టెలను బిజెపి నర్మెట మండల అధ్యక్షులు ధారావత్ రాజు నాయక్ డిసి తండా బూతు అధ్యక్షులు కొర్ర నరేష్ మరియు బిజెపి నాయకులు వారి నివాసానికి వెళ్లి, వారికి అందించారు. అనంతరం కుటుంబ సభ్యులు మాకు అండగా నిలిచిన ముక్కెర తిరుపతి రెడ్డి కి మరియు బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి, భూక్య శ్రీను, ధారవత్ నరేష్, కిషోర్, సురేష్, రమేష్, హుస్సేన్, శ్రీను, బొజ్జ, రాజు, సాంబయ్య మరియు తండావాసులు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ నేతలు అభివృద్ధి నిరోధకులు
# ఏనాడైనా కేంద్రం నుంచి రూపాయి తెచ్చారా?

**జగిత్యాల ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** ప్రతిపక్ష బీజేపీ పార్టీ నిర్మాణాత్మక మైన విమర్శలు చేసి అధికార పార్టీకి అభివృద్ధిలో సహకరించాల్సిందిపోయి జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అభివృద్ధి నిరోదకులుగా బిజెపి నేతలు మారు తున్నారని ఇప్పటికైనా ఆత్మవిమర్శ చేసుకోవాలని మంగళ వారం జగిత్యాల ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో




మహిపాల్ రెడ్డి మాట్లాడారు. గత పాలకుల హాయాంలో కంటే తెరాస పాలనలో, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నేతృత్వంలో జగిత్యాల అభివృద్ధి బాటలో నడుస్తోందన్నారు. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా ఆధునిక మార్కెట్ల నిర్మాణాల కోసం తెరాస ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఆలోచనలు చేస్తూ రూపకల్పనలు సిద్ధమయ్యారన్నారు. అందులో భాగంగానే సమీకృత మార్కెట్ నిర్మాణం కోసం మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా భూమిపూజ చేసుకొన్నామన్నారు. కానీ అభివృద్ధిని చూసి ఓర్వలేక బీజేపీ నేతల తప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే సంజయన్న జగిత్యాల పట్టణ, నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్నారన్నారు. ఆ నాడు జగిత్యాలలో ఒకే మార్కెట్ ఉండేదని సంజయన్న చొరవతో రైతు బజార్ వాడుకలోకి వచ్చిందని, అంగడిబజార్లో మరో మార్కెట్ ఏర్పాటైందన్నారు. ఈ మూలంగా ఎందరో ప్రజలకు మార్కెట్లు అందుబాటులోకి రాగా హోల్ సెలర్లు పెరిగి మరికొందరికి ఉపాధి దొరికిందన్నారు. కానీ బిజెపి నేతలు కేంద్రం నుంచి రూపాయి తెచ్చింది లేదుకాని ఇక్కడి అభివృద్ధిని అడ్డుకోవడం పనిగా పెట్టుకొన్నారన్నారు. చల్ గల్ లో రైతుల కోసం పది ఎకరాల భూమిని కేటాయించి ఇక్కడి మార్కెట్ను అక్కడికి తరలించి పండ్ల మార్కెట్ అభివృద్ధి పనులను చేపడుతున్నది నిజమా కాదా అని బీజేపీ నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని మహిపాల్ రెడ్డి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాల్లో అన్ని హంగులు, వసతులతో ఆధునిక సమీకృత మార్కెట్ ను నిర్మించడం తప్పా అని ప్రశ్నించారు. రైతులను మోసం చేస్తున్నామని బిజెపి నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వాస్తవానికి రైతులను మోసం చేసిన ఘనత బిజెపి పార్టీకి దక్కిందన్నారు. రైతులకు బాండ్ పేపర్ రాసిచ్చిన మీ ఎంపీ అర్వింద్ ఇప్పటికి పసుపుబోర్డు తేలేదన్న విషయంలో బిజెపి నేతలు పునరా లోచించుకోవాలన్నారు. ఇప్పటికి నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధైర్యంగా పల్లెల్లో తిరిగే పరిస్థితులు పోయాయని పల్లె రైతులు, మహిళలు కవితక్క ఓడి పోయినందుకు ఇప్పటికి బాధపడు తున్నారని మహిపాల్ రెడ్డి చెప్పారు. బిజెపి నాయకులకు ప్రజలపై అభిమానం, ప్రేమ ఉంటే చిత్తశుద్ధితో అభివృద్ధిని చేస్తున్న ఎమ్మెల్యే సంజయన్నకు, రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిం చాలని కోరారు. అభివృద్ధి నిరోదకులుగా మారతామని ఇలాగే అనవసరపు విమర్శలు ఎమ్మెల్యే పై, రాష్ట్ర ప్రభుత్వంపై చేస్తూ పోతే ఊరుకునేది లేదని పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. అనంతరం రైతు బంధు సమన్వయ సమితి మండల అధ్యక్షులు నక్కల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసిఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి దేశానికే ఆదర్శంగా మారారన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా ప్రతి పదివేల జనాభాలకొక మార్కెటును ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే ఏర్పాటు చేసే సమీకృత మార్కెట్లో రైతులకు వినియోగదారులకు సరిపడా సదు పాయాలు కల్పిస్తూ విశాలమైన మార్కెట్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని అన్నారు. రైతులకు అన్యాయం చేస్తున్నారని బిజెపి నేతలు మోసపూరిత మాటలు మాట్లాడుతున్నారన్నారు. వాస్తవానికి రైతుల గురించి ఆలోచించే ప్రభిత్వం ఏదైనా ఉంది అంటే అది కేవలం టిఆర్ ఎస్ ప్రభుత్వమేనని రవిందర్ రెడ్డి చెప్పారు. రైతులకు వ్యతిరేకంగా కేంద్రంలోని బీజేపీ ప్ర హుత్వం మూడు నల్ల చట్టాలను తెచ్చి పార్లమెంటులో ఆమోదిస్తే ఏడాదీపాటుగా దేశవ్యాప్తంగా రైతులు ఆందోళన చేశారన్నారు. ఏడు వందలకుపైగా రైతులు ఈ అందోళనలో ప్రాణాలను కోల్పోయారని చెప్పారు. రైతుల ఆందోళనలకు దిగి వచ్చిన కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను రద్దుచేసి రైతులను క్షమాపణ కోరింది నిజమా కాదా అని ప్రశ్నించారు. దీనికి తోడు మార్కెట్ కమిటీలు, మార్కెట్ యార్డులు వుండొద్దని చట్టం చేసిన బీజేపీ పార్టీ నాయకులకు మార్కెట్లపై మాట్లాడే హక్కులేదని రవీందర్ రెడ్డి హితబోధ చేశారు. రైతుల ఆందోళన ఢిల్లీని వనికిస్తుంటే ఏనాడు కాంగ్రెస్ నాయకులు రైతుల పక్షాన నిలబడలేదన్నారు. రైతుల ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ప్రకటించిన సీఎం కేసీఆర్ రాష్ట్ర రైతులే కాకుండా దేశ రైతుల కోసం పాటుపడుతున్నాడని ఎప్పటికి తెలంగాణ, జగిత్యాల రైతులు కేసీఆర్ వెంటే ఉంటారని, బిజెపి నేతల కల్ల బొల్లి మాటలు నమ్మరని రవీందర్ రెడ్డి చెప్పారు. వీరి వెంట కల్లెడ పి.ఎ.సి.ఎస్. చైర్మన్ సందీప్ రావ్, రైతు బంధు సమన్వయ సమితి అర్బన్ అధ్యక్షులు జుంబర్తి శంకర్‌లు ఉన్నారు.

## కలిసి బ్రతకాలని జాతికి దిశా నిర్దేశం చేసిన
# సద్గురు సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్

**జనగామ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** కలిసి ఒక్కటిగా బ్రతకాలని జాతికి దశ, దిశా నిర్దేశం చేసిన మహానుభావుడు సద్గురు సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ అని జనగామ



శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కొనియాడారు. జనగామ పట్టణంలోని ఎన్.ఎమ్.ఆర్. గార్డెన్స్‌లో మంగళ వారం సద్గురు సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ 283వ జయంతి వేడుకలను ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన కార్య క్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని సభా కార్యక్రమానికి జ్యోతిప్రజ్వలన గావించి సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యాదగిరి రెడ్డి మాట్లాడుతూ గిరిజన జాతి అంతా ఒక్కటిగా కలిసి బ్రతకాలని దశ, దిశా నిర్దేశం చేసిన మహానుభావుడు సద్గురు సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. బంజారాల ఆకాంక్ష నెరవేరే విధంగా కృషి చేస్తానన్నారు. బంజారా కమ్యూనిటీ భవనం ఏర్పాటుకు సేవాలాల్ జయంతి ప్రభుత్వ సెలవుకు గ్రామ పంచాయతీలుగా మారిన తండాలను రెవెన్యూ గ్రామాలుగా చేసేందుకు ముఖ్యమంత్రితో సంప్రదిస్తామని అన్నారు. సంకల్పబలం ఉంటే సాధించలేనిది ఏమీ లేదని గిరిజన నాయకులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ట్యాంక్ బండ్ పై సద్గురు సంతు శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని నెలకొల్పడమే తన ఆకాంక్ష అని తెలిపారు. జడ్పీ సీఈవో విజయలక్ష్మి మాట్లాడుతూ.... ప్రభుత్వ ఆధ్వర్యంలో సద్గురు సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మూడు వేలకు పైగా తండాలు గ్రామ పంచాయతీలు కావడం గిరిజ నులకు అదృష్టం అన్నారు. దేశంలో 12 కోట్ల జనాభా మాట్లాడే భాషకు లిపి లేకపోవడం ఆశ్చర్యకరమైన విషయం అన్నారు. గిరిజనులను ఐకమత్యంతో సంస్కృతి సాంప్రదాయాలను పాటించే విధంగా సంస్కరణలు తెచ్చి సద్గురు సంతు శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ ఆత్మజ్ఞానం బోధించే దైవ స్వరూపునిగా గిరిజన హృదయాల్లో నిలిచిపోయారు అన్నారు. అంతకుముందు పట్టణంలో గిరిజన సంప్రదాయ నృత్యాలతో ర్యాలీ నిర్వహించి ఎన్ ఎం ఆర్ గార్డెన్ కు చేరుకున్నారు అనంతరం సద్గురు సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్‌కు గిరిజన సంప్రదాయ సిద్ధంగా భోగ్ బండారి కార్యక్రమం నిర్వహించి భూమి పూజలు చేసి సేవాలాల్ మహారాజ్ కి నైవేద్యం పెట్టారు. ఈ జయంతి వేడుకలలో పలువురు వక్తలు సేవాలాల్ మహారాజ్ ను గిరిజనుల ఆరాధ్య దైవంగా కీర్తించారు. అశ్విని, దీపిక ల బృందం వేసిన సంప్రదాయ నృత్యంకు శాసనసభ్యులు అమితనందభరితులై చిన్నారులతో నృత్యం చేశారు, గిరిజన యూనివర్సిటీ విద్యార్థినులు సంగీత బృందం, ఎస్పీ నాయక్ ఆలపించిన గీతాలు సభికులను అలరింపజేసింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోకల జమున, మార్కెట్ చైర్మన్ బాల్దే విజయ సిద్ధిలింగం, మున్సిపల్ వార్డు కౌన్సిలర్ వాంకుడోత్ అనిత, జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కేసీఆర్ పనైపోయింది

**దేశ రాజకీయాలంటూ కొత్త డ్రామాలు షురూ చేస్తుండు : బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** రాష్ట్రంలో కేసీఆర్ పనైపోయింది. టీఆర్ఎస్ పాలన పట్ల ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ విషయం కేసీఆర్ కు అర్థమైంది. ఏం చేయాలో తెల్వక పీకే (ప్రశాంత్ కిషోర్) అనే వ్యూహకర్తను పెట్టుకుని 'ఫెడరల్ ఫ్రంట్' అంటూ కొత్త డ్రామాలు మొదలు పెట్టిండు అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు



బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ లో జరిగిన పదాదికారుల కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ.... కేసిఆర్ బీజేపీ పైన, ప్రధానమంత్రి నరేంద్రమోదీ పైన విష ప్రచారం చేస్తుండు. ఎంత చేసినా టీఆర్ఎస్ గ్రాఫ్ పెరగట్లేదు. ప్రజలు బీజేపీవైపు మొగ్గు చూపుతున్నరని సర్వేలు చెబుతుండటంతో తట్టుకోలేక బీజేపీ నేతలపై దాడులకు పురిగొల్పుతున్నాడు. ప్రశ్నిస్తే కేసులు, అరెస్టలంటూ, జైళ్లంటూ భయపెడుతున్నడు. రాబోయే రోజుల్లో ఈ నిర్భంధాలు ఎక్కువయ్యే ప్రమాదం ఉంది. అయినా బీజేపీ నేతలెవరూ భయపడాల్సిన పని లేదు. జాతీయ నాయకత్వం మనకు పూర్తి అండగా ఉంది. ప్రజా సమస్యలపై ఉద్రుతంగా పోరాడండి. టీఆర్ఎస్ నేతల ఆరోపణలను, విష ప్రచారాన్నిఎక్కడికక్కడ తిప్పికొట్టండి" అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. క్రమశిక్షణ అంశాన్ని బండి సంజయ్ ప్రస్తావిస్తూ బీజేపీ అత్యంత క్రమశిక్షణ కలిగిన పార్టీ. ఎంతటి సీనియర్ నాయకులైనా సరే పార్టీ సిద్ధాంతాలు, విధానాలకు లోబడి పని చేయాల్సిందే, కట్టు తప్పితే ఎంతటి వారైనా సరే సహించే ప్రసక్తే లేదు, వేటు తప్పదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు కటకం మృత్యుంజయం, గుగ్గిల్ల రమేష్, కళ్లెం వాసుదేవా రెడ్డి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది నియామకంకై
# డిఎంఈని కల్సిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**హైదరాబాద్ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఈ)ని హైదరాబాద్ లో కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న మెడికల్ కాలేజీకి పూర్తి స్థాయిలో బోధన,బోధనేతర సిబ్బందినీ నియమించాలని, పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను పూర్తిఅయ్యే విధంగా చూడాలని, ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి వచ్చేలా చూడాలని కోరగా, సానుకూలంగా స్పందించిన డీయంఈ రమేష్ రెడ్డి. వీరితో రామగుండం ఎమ్మెల్యే కొరుకంటి చందర్ కూడా ఉన్నారు.



## బాస్కెట్ బాల్ క్రీడలో జాతీయ స్థాయికి ఎంపికైన
# ఎన్.ఎస్.వి. కాలేజీ విద్యార్థి

**జగిత్యాల ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** స్థానిక యన్. యస్.వి. డిగ్రి అండ్ పీజీ కళాశాలలో బి.బి.ఎ. తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి నడికొడ సుజిత్ గత నెల బెంగళూర్ లోని



క్రైస్ యూనివర్సిటీ నందు డిసెంబర్ 27వ తేదీ నుండి జనవరి 5వ తేది వరకు జరిగిన యూనివర్సిటీ స్థాయిలో బాస్కెట్ బాల్ క్రీడలో అత్యంత ప్రతిభ కనబర్చి శాతవాహన యూని వర్సిటీ తరపున కర్ణాటకలో ఈనెల 24వ తేదీ నుండి జరగబోయే జాతీయస్థాయికి ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ గోపు మునిందర్ రెడ్డి ప్రత్యేక అభినం దనలు తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ....కళాశాలలో ఉన్నత విద్యతో పాటు, క్రీడల పట్ల మక్కువ కలిగిన విద్యార్థులకు ప్రత్యేకమైన శిక్షణ ద్వారా ప్రోత్సహించడం మా ప్రత్యేకత అని తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ గుండా శ్రీనివాస్, ఎ.ఓ శంకరయ్య, ఫిజికల్ డైరెక్టర్ పత్తిపాక సురేష్ మరియు కళాశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

## సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన చొప్పదండి ఎమ్మెల్యే

**కొడిమ్యాల ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండలంలో మంగళ వారం రోజున చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. తుర్కాశి నగర్, నమిలికొండ, శ్రీరాముల పల్లి, నర్సింహులపల్లి, గౌరాపూర్, అప్పారావు పేట, ధమ్మయ్యపేట, కోనాపూర్, గ్రామాల్లో 99 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్లకు శంఖుస్థాపన చేశారు.



ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పునుగోటి కృష్ణ రావు, ఎంపీపీ మేనేని స్వర్ణలత, జడ్పిటిసి ప్రశాంతి, కొడిమ్యాల్ సింగిల్విండో చైర్మన్ రాజ నర్సింగరావు, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు పులి వెంకటేష్, వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సూరమ్మ ఎత్తిపోతల నిర్లక్ష్యం ఎమ్మెల్యే చెన్నమనేని వైఫల్యమే...

**మేడిపెల్లి/కథలాపూర్ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు వైఫల్యమే సూరమ్మ ప్రాజెక్ట్ ఎత్తిపోతలకు నిర్లక్ష్యమని మేడిపెల్లి కాంగ్రెస్ నాయకులు దుయ్యబట్టారు. సూరమ్మ ప్రాజెక్ట్ నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం భీమారం అమరవీరుల స్థూపం వద్ద కథలాపూర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి మాట్లాడుతూ.... ఎమ్మెల్యే వైఫల్యం కారణంగానే



ప్రాజెక్టు నిర్లక్ష్యం నీడలో ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వరద కాలువ ద్వారా నీరందిస్తామని చెప్పిన మాటలు కూడా ఆవిరైపోయాయన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి కలికోట సూరమ్మ ప్రాజెక్ట్ ఎత్తిపోతలకు కుడి ఎడమ కాలువ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని లేని పక్షంలో రైతులకు అండగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పుప్పాల కొమురయ్య, జుంగవేని రాము గౌడ్, బక్కురి నరేష్, లింగం గౌడ్, మోమిన్, ఆకుల సంతోష్, ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతు బీమా ప్రొసీడింగ్‌ను అందజేసిన ఎమ్మెల్యే రవిశంకర్

**కొడిమ్యాల ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండలంలోని నర్సిం లపల్లి గ్రామంలో అనారోగ్యంతో బైరి సోమయ్య చనిపోయారు. వారి పేరుతో భూమి ఉండడంతో కేసీఆర్ ప్రవేశపెట్టిన ఐదు లక్షల బీమాకు అర్హులు అయ్యారు. రైతు చనిపోతే రైతు కుటుంబ సభ్యులకు వారి ఇంటికి వెళ్లి భీమా



ప్రొసీడింగ్ ను అతని కూతురు గుంటి రజిత కు చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పునుగో కృష్ణ రావు, ఎంపీపీ మేనేని స్వర్ణలత, జడ్పిటిసి పునుగోటి ప్రశాంతి, కొడిమ్యాల సింగిల్విండో చైర్మన్ రాజ నర్సింగరావు, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు పులి వెంకటేష్, వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ అంకం రాజేశం, మరియు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీ టీసీలు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జీహాదీ ఉగ్ర మూకల దిష్టిబొమ్మ దహనం

**జనగామ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో జీహాదీ ఉగ్రమూకల దిష్టి బొమ్మ ను దహనం చేశారు. కర్నాటకలోని శివమొగ్గ లో బజరంగ్దళ్ కార్యకర్త హర్ష ని జీహాదీ మూకలు హత్య చేయడాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందు పరిషత్ జనగామ పట్టణ అధ్యక్షులు గునిగంటి రామకృష్ణ మాట్లాడుతూ విద్యాలయాల్లో



సమానత్వం గురించి మాట్లాడిన బజరంగదళ్ కార్యకర్త హర్షాను హత్య చేసిన జీహాదీలను కఠినంగా శిక్షించాలని, ఈ హత్యపై మానవ హక్కుల సంఘాలు, మానవత్వ వాదులు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందు పరిషత్, భజరంగ్ దళ్, కార్యకర్తలు బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ముక్క స్వామి, బీజేపీ రాష్ట్ర నాయకులు మాదాసు వెంకటేష్, అధ్యక్షులు కృష్ణ, వెంకటేష్, సంపత్, సురేష్, దిలీప్, పాల్గొన్నారు.

# రాజకీయాలలో చిక్కుకొంటున్న దేశ రక్షణ

రాజకీయాలలో ఏది కూడా విమర్శలకు అతీతం కానీ పరిస్థితి వచ్చేసింది. అధికార ప్రతిపక్షాల మధ్య మాటల మర్యాద ఎన్నాడో పోయింది. జాతీయ, హిందూత్వం పేర అధికార పక్షం, లౌకిక వాదం పేర ప్రతిపక్షాలు చివరకు దేశ రక్షణలో ప్రాణాలను పణంగా పెట్టిన సైనికులనే పావులుగా చేసుకొనే దశకు దిగజారాయి. గత 75 యేళ్ళ స్వతంత్ర భారతంలో ఎన్నడూ కూడా సైనికుల విషయాలు రాజకీయాలలో, ముఖ్యంగా ఎన్నికల సమయంలో వాడుకోలేదు. కానీ గత 5 యేళ్ళ నుండి అధికార పక్షం,దేశ రక్షణ విషయాన్ని రాజకీయంశంగా చేసింది. పుల్వామా సంఘటనను ఎన్నికల ప్రచారంలో వాడుకొని ప్రయోజనం పొందింది కూడా. దాన్ని కాంగ్రెస్ లాంటి ప్రతిపక్ష పార్టీలు ఆక్షేపించాయి. పుల్వామా ఘటన..సర్జికల్ స్ట్రయిక్స్‌పై రెండేళ్లు దాటినా ఇంకా విమర్శలు చేయడం రాజకీయ నాయకులకు సరికాదు. ఒకవేళ ఈ ఘటనలతో మోడీ రాజకీయ లబ్ది పొందాలనుకుంటే...అంతకన్నా ఎక్కువగా విపక్ష పార్టీలు లబ్దికోసం యత్నిస్తున్నాయనే చెప్పాలి. ఎందుకుంటే ఈ విషయం చాలా సున్నితమైనది. అది కూడా భద్రతాదళాల ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడడం సరికాదు. మన సైనికులు ఎందరో వారి జీవితాలను త్యాగంచేసి పోరాడుతున్నారు. ఒకవైపు చైనా మరోవైపు పాక్ కయ్యానికి కాలుదువ్వు తోంది. నిరంతరంగా వీరితో మన దళాలు పోరాడుతున్నాయి. ఈ క్రమంలో రాహుల్ గాంధీ పదేపదే దీనిని ప్రస్తావించడం, తాజాగా తెలంగాణ సిఎం కెసిఆర్ కూడా దీనిని రాజకీయం చేయాలని చూడడం సరికాదు. సర్జికల్ స్ట్రయిక్స్ జరిపాక సైన్యానికి స్వేచ్ఛను ఇచ్చారు. ఆ తరవాతనే సరిహద్దుల్లో ఇప్పుడు బారత్ గట్టిగా పోరాడగలుగుతోంది. కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేతలో మన బలగాలు నిత్యం పోరాడుతున్నాయి. వారి జీవితాలను ఆత్మాహుతి చేస్తున్నాయి. మరోవైపు సామాజిక మాధ్యమాల్లో భారత్ వ్యతిరేక ప్రకటనలు పాక్ ప్రేరేపిత సంస్థల నుంచే వస్తున్నాయి. ఇకపోతే అధికార విపక్ష పార్టీల మధ్య విమర్శలు ప్రతివిమర్శలు వేడెక్కుతున్నాయి. ఇది పాక్‌కు కలిసివచ్చే అంశంగా చూడాలి. ఇటీవల భారత్ వ్యతిరేకతకు పాల్పడుతున్న అనేక యూట్యూబ్ ఛానళ్లను కూడడా నిషేధించిన విషయం ఇక్కడ గమనించాలి. పుల్వామా ఉగ్రదాడిపై విపక్ష కాంగ్రెస్, అధికార బీజేపీల మధ్య మాటల యుద్ధం మళ్లీ మొదలు కావడం అన్నది భారత వ్యతిరేక శక్తులకు ఆజ్యం పోసేదే తప్ప మరోటి కాదు. 947, 1965, 1971 నాటి యుద్ధాల్లో కూడా మన సైనికులు వీరోచితంగా పోరాడి పాకిస్తాన్‌కు గుణపాఠం చెప్పిన విషయాన్ని మరువరాదు. వీరజవాన్ల త్యాగాలు వృథాగా పోవని, ఇప్పుడు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉందని, కాంగ్రెస్ మాదిరిగా భద్రతపై రాజీపడ బోమని బిజెపి నేతలు వ్యాఖ్యానించారు. ఓ వైపు భద్రతా బలగాలు, ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తామని చెబుతూనే హస్తం పార్టీ అడపాదడపా తన అసలు రంగును బయటపెట్టుకుంటున్న తీరు సరికాదు. విమర్శలకు కూడా ఓ హద్దుండాలి. సర్జికల్ స్ట్రయిక్స్ జరిగాయా..జరిగితే రుజువేదని కెసిఆర్ ఇప్పుడు ప్రశ్నించడం కూడా దేశ బలగాల స్థయిర్యాన్ని దెబ్బతీయడం తప్పమరోటికాదు. రాజకీయాలు వేరు..దేశ భద్రత వేరని పాలకులు గగుర్తించాలి. ముంబై దాడులే కావచ్చు...పార్లమెంట్‌పై ఉగ్రదాడి కావచ్చు... పూరి నరమేధం కావచ్చు...తాజాగా పుల్వామా కావచ్చు..ఏ విషయంలోనూ పాక్‌కు గట్టి బుద్ధి చెప్పేలా భారత్ ఎప్పటికప్పుడు యత్నిస్తూనే ఉంది. మనలో విభేదాలను దీనిని అలుసుగా తీసుకుని పాక్ దూకుడుగా ప్రవర్తిస్తోంది. పుల్వామా ఉగ్రవాద దాడి తరవాత భారత సైన్యం దుందుడుకు, దుస్సాహస చర్యలకు దిగడానికి వెనకాడడం లేదు. సైనిక పరంగా జవాబివ్వాల్సిన చోట ఎక్కడా మన బలగాలు వెనక్కి తగ్గగడం లేదు. భారత సైన్యానికి ప్రధాని మోదీ పూర్తి స్వేచ్ఛనిస్తున్నట్లు



ప్రకటించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాల్సిందేనని సైన్యానికి పాక్ ప్రధాని ఇమ్రాన్ ఆదేశాలివ్వడం మనం గమనించాలి. పుల్వామా ఉగ్రవాద దాడిలో పాకిస్తాన్ హస్తం లేదనీ, భారత్‌లోనే ఆ దాడికి కుట్ర పన్ని అమలు చేశారని పాక్ వాదించడం ద్వారా తప్పించుకునే ప్రయత్నాలుచేసింది. అలాగే సర్జికల్ స్ట్రయిక్స్ తరవాత కూడా ఇలాంటి బుకాయింపులే పాక్ నుంచి వచ్చాయి. కానీ అభినవ్ బింద్రా పట్టుబడ్డ తీరు తరవాతి పరిణామాలు మనకు తెలిసిందే. పుల్వామా ఘటన తరవాత దేశమంతటా అసువులు కోల్పోయిన జవాన్లకు సానుభూతి వెల్లువ మాత్రమే కాదు, కశ్మీర్‌లో ఉగ్రవాదుల పట్ల, వారిని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ పట్ల తీవ్ర వ్యతిరేకత కూడా పెల్లుబికింది. ఆక్రమిత కశ్మీర్‌పై భారత సైన్యం దాడి చేస్తుందని, ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేస్తుందని, మసూద్ అజర్ లాంటి ఉగ్రవాదులను హతమారుస్తుందని రకరకాల అంచనాలు ప్రచారం అయ్యాయి. మోదీ ఈ అవకాశాన్ని వదులుకోరు.. పాక్‌కు ఏదో రీతిలో బుద్ధి చెబుతారని ప్రజలంతా భావించారు. అయితే అంతర్జాతీయంగా ఉన్న ఒత్తిళ్లను కూడా మనం పరిగణనలోకి తీసుకోవాలి. సీమాంతర ఉగ్రవాదాన్ని అనేక సందర్భాల్లో విమర్శించి కాంగ్రెస్ నేతలు ఇప్పుడు అసమర్థ వ్యాఖ్యలుచేయడం సరికాదు. 2014లో మోదీ అధికారంలోకి రావడానికి పాకిస్థాన్, సీమాంతర ఉగ్రవాదం పై ఆయన చేసిన ప్రకటనలు కూడా ఎంతో కొంత కారణమయ్యాయన్న విషయం కాదనలేము. అయితే నిఘా విభాగాలను మోడీ సొంత రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. పుల్వామా, కార్గిల్ రెండూ పాకిస్థాన్ ప్రేరేపిత ఘటనలే అన్నది ముమ్మాటికి నిజం. 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ నరేంద్రమోదీ కశ్మీర్ సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలు అక్కడ ప్రజాస్వామ్య వాతావరణం ఏర్పడేందుకు, మానవీయ విలువలు ఏర్పడేందుకు, కశ్మీరీలను మనలో కలుపుకునేందుకు దోహదం చేసాయి. 370 ఆర్టికల్ రద్దు తరవాత పెద్ద విజయాన్ని సాధించాం. అక్కడ తన్ని తరిమివేయబడ్డ కాశ్మీర్ పండిట్లకు ఆదరణ దక్కింది. వారిలో ధైర్యం వచ్చింది. ఉగ్రవాద చర్యలను అరికట్టే కార్యక్రమాలు ముమ్మరం అయ్యాయి. కాశ్మీర్‌లో ప్రస్తుత పరిస్థితులు చూస్తూంటే దీర్ఘకాలం హింసాయుత ఘర్షణలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. వీటిని తట్టుకుని ముందుకు సాగాలి. అలాగే అక్కడ ప్రజలను గత పాలకులుఏ పరోక్షంగా ప్రేపిస్తున్నారు. చాలామందదికి పాక్‌తో సంబంధాలు ఇప్పటికీ ఉన్నాయి. వీటిని కాదనలేం. ఈ క్రమంలో దేశభద్రతా చర్యల విషయంలో మనమంతా సంయమనంతో విమర్శలు చేయాలి. మన ప్రకటనలు పాక్‌కు,చైనాకు ఉప్పందించేలా ఉండరాదు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# కోడి పిల్ల ప్రయత్నం

సీమాపురం గ్రామంలో ఇరవై వేల మంది జనాభా ఉంటుంది. ఊరివారందరు వ్యవసాయం చేసుకుంటు జీవిస్తున్నారు. ఆ ఊరికి పట్నం దగ్గరగా ఉన్నందున పంటపండించే నవీన యంత్రాలు ఊరికి తీసుకురావడం వలన, అందరికి పనులు లేకుండా పోయాయి. అందు వలన పట్నానికి వలసవెళ్ళేవారు.
కొందరికి పట్నం ఇష్టమైతే,మరికొందరికి పల్లెటూర్లే ఇష్టపడేవారు.
ఎందుకంటే ఇక్కడున్న పాడి పంటలు, ప్రకృతి,పచ్చదనం అంటే చాలా ఇష్టపడేవారు. వేరే ఊరువారు ఎవరైనా సీమాపురానికి వస్తే మళ్లీ తిరిగి వెళ్లేవారు కాదు. ఆ ఊరు మనుషులు,ఆ పరిసరాలు అంత బాగుంటాయి.
కానీ పట్నంలో పని బాగాదొరుకుతుందని మిత్రులద్వారా తెలుసుకొని కొంతమంది పట్నం వలస కూలీలుగా



వెళ్లిపోతున్నారు.
ఈ గ్రామంలో విశేషమేమిటంటే ఎక్కువగా కోళ్లను పెంచేవారు. పట్నానికి సరాఫరాచేసిలాభాలు గడించేవారు. అందుకే ప్రతి ఇంటిలో కోళ్ళను పెంచేవారు.
ప్రక్క గ్రామంలో
వారవారం సంతజరుగుచుండేది. వీరంతా పశువుల సంతకు వెళ్లి,పశువులను,కోళ్లను అమ్మేవారు. తినేఎక్కువైన కొలది రాను రాను కోళ్లకొరత ఏర్పడింది.

ఆ గ్రామంలో ఒక మోహన్ అనే పిల్లవాడు ఉండేవాడు అతనికి కోళ్లు అంటే చాలా ఇష్టం. గ్రామస్తులు పశువుల సంతకి వెళ్లి కోళ్లను అమ్ముచుంటే మోహన్ కు చాలా కోపం వచ్చేది. అలా అలా రోజులు గడుస్తున్నాయి మోహన్ వాళ్ళ కోడికి పిల్లలు పుట్టాయి. మోహన్ అనుకున్నాడు మా అమ్మానాన్నలు అన్ని కోళ్ళని సంతకు తీసుకెళ్లి అమ్ముతారని భయం. వీరు ఈ కోడిపిల్లల్ని అమ్మి వేసే ముందు ఒక కోడి పిల్లను నేను కాపాడతాని మనసులో అనుకున్నాడు.

వాళ్ళ అమ్మకు ఏదో సాకు చెప్పి కోడి పిల్లనుసంచిలో వేసుకుని మోహన్ బస్సు ఎక్కాడు.
హాయిగ సీటులో కూర్చుంటాడు. అంతలోనే టికెట్, టికెట్ అంటు కండక్టర్ మోహన్ దగ్గరికి వచ్చాడు. ఏం బాబు టికెట్ తీసుకోమని అడగగానే టికెట్ తీసుకుంటారు.

కోడిపిల్ల కిచకిచమని సంచిలో నుండి శబ్దంచేస్తుంది. కండక్టర్ కోడిపిల్లకు టికెట్ తీసుకోమంటాడు. చేసేదేమీలేక తీసుకుంటాడు. కొద్దిదూరం ప్రయాణించాక కోడిపిల్ల "సాహసం చేయరా డింభకా" అనుకుంటూ సంచిలోనుండి లేచి బయటకు దూకింది.
ఈ సంఘటన మోహన్ గమనించలేదు. చచ్చానురా బాబోయ్ అంటు రోడ్డు మీద పడింది. కొద్దిలో ప్రాణాపాయం తప్పింది.

నేను ఈ బస్సు క్రిందపడి మరణించే బదులు ఆ మనుషుల ఆకలి తీర్చి మరణిస్తే బాగుంటుందిగదా!! అని తనలోనే తాను బాధపడుతూ,చేసేదేమిలేక ఎలాగోలా సేసి ప్లాట్ఫామ్ దగ్గరికి వచ్చింది. కానీ కాళ్లకు దెబ్బలు తాకడంవలన ఫ్లాట్ ఫారం ఎక్కలేకపోవుచున్నది కోడిపిల్ల. నేను ఎలాగైనా బ్రతుకాలనే ఆశతో, పట్టుదలతో అతికష్టంమీద ఫ్లాట్ ఫారమ్ ఎక్కింది. పది రోజులు రాత్రనక పగలనక తిరుగు ప్రయాణం చేసి చివరకు కోడి పిల్ల తన తల్లి దగ్గరకు చేరుకుంది.

అప్పుడు అర్థమైంది!ఎట్టి పరిస్థితిలో తల్లిని,మంచి స్నేహాన్ని దూరంచేసుకోకూడదని,
ప్రయత్నం మానకూడదనిఅర్థమైంది.

నీతి: ప్రయత్నం చేసి చూస్తే మనకు అసాధ్యం అనేది సుసాధ్యం అవుతుంది.

–పడిగె ఐశ్వర్య
6వ, తరగతి
జడ్ పి హెచ్ ఎస్ గుర్రాలగొంది,9704865816

# రిమ్స్‌లో అవినీతిపై రోగుల్లో ఆందోళన ?

## సిబ్బంది తీరుపై అసహనం

ఆదిలాబాద్,ఫిబ్రవరి22: ఆదిలాబాద్‌లో ప్రతిష్టాత్మక రిమ్స్ అక్రమాలపైన పాలకులు నిర్లక్ష్యం గానే వ్యవహరిస్తున్నారని, ఏ కలెక్టర్ వచ్చినా క్షేత్రస్థాయిలో లోతుగా అధ్యయనం



చేయలేకపోతున్నారన్న ఆందోళన ప్రజల్లో ఉంది. ఇక్కడ సదుపాయలు పక్కన పెడితే ఆస్పత్రిలో అవినీతి తీరు ఏమాత్రం మారడంలేదన్న విమర్శలు ఉన్నాయి. అధికారులపైన ఎన్ని ఆరోపణలు వచ్చినా రాజకీయ అండదండ లతో నెట్టుకొస్తున్నారు. మందుల కొనుగోళ్లతో పాటు ఆసుపత్రికి అవసరమైన ఇతర కొనుగోళ్ల లోనూ అవినీతికే పెద్దపీట వేస్తున్నారు. ఇవన్నీ సరిపోవన్నట్లుగా రోగులకు ఉచితంగా అందించాల్సిన సేవలను కూడా డబ్బులతో ముడిపెడిపెడుతున్నారు. అక్రమాలు బయటపడ్డా అధికారులపైన చర్యలు తీసుకోవడానికి ఉన్నతాధికారులు వెనుకాడుతున్నారు. 500పడకల సామర్థ్యం కలిగిన ఈ ఆసుపత్రిలో 700 పడకలు వరకు అందుబాటులో ఉన్నాయి. రోగులకు అవసరమయ్యే మందులను సెంట్రల్ డ్రగ్‌స్టోర్ నుంచి సరఫరా చేస్తారు. అత్యవసరమైన మందుల కొనుగోళ్లు టెండర్ ద్వారా జరుపుతారు. వీటి కొనుగోళ్లలో భారీగా అవకతవకలు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. చిన్న జిల్లాగా విడిపోయినా.. అధికారులు మారినా అదే తీరు కొనసాగుతోంది. ఇక్కడ అనాదిగా వైద్యం పేరిట లక్షలు స్వాహా చేస్తున్నా పట్టించుకునేవారే లేరన్న విమర్శలు బాహాటంగానే ఉన్నాయి. వివిధరకాల పరికరాలు, మందుల కొనుగోళ్లపై అదనంగా లక్షలు ఖర్చుచేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఉచితంగా నిర్వహించాల్సిన పరీక్షలకు కూడా అనధికారికంగా డబ్బులు వసూళ్లు చేస్తున్నారు. ఐసీయూలో ఉన్న రోగులకు ఆక్సీజన్ స్థాయి తెలుసు కోవడానికి ఒక్కో రోగి నుంచి రూ.450 తీసుకుంటున్నారు. ఉచితంగా చేయాల్సి ఉన్నా వంద చొప్పున వసూళ్లు చేయడంపై రోగులు విమర్శిస్తున్నారు. ఇలాంటి వాటిపై దృష్టి పెట్టాల్సి ఉంది.

# పరమ పవిత్రం... మాఘమాస అరుణోదయ స్నానం

హైందవ సాంప్రదాయంను అనుసరించి ప్రతి మాసానికి ఒక విశిష్టత ఉంది. మాఘ ఫాల్గుణాలు శిశిర రుతువులో ఉంటాయి. సంవత్సరంలో పదవ మాసమూ, హేమంత రుతువులోని రెండో మాసమూ అయిన పుష్యం తెలుగు వారికి శూన్యమాసం. సంవత్స రంలోని నాలుగవ మాసమూ, గ్రీష్మ రుతువులోని రెండవ మాసమూ అయిన ఆషాఢం కూడా తెలుగు వారికి శూన్య మాసమే. శూన్య మాసాలు శుభ శోభనాలకు పనికిరానివి. ఒక సంవత్సరం చివరి పాదంలో వచ్చే పుష్య మాసానికి, మరు సంవత్సరం రెండవ పాదంలో వచ్చే ఆషాఢానికీ మధ్య ఆయిదు మాసాల తేడా ఉంటుంది. మాఘం, ఫాల్గుణం, చైత్రం, వైశాఖం, జ్యేష్టం లకు "మాఘాది పంచకం" అని పేరు. ఇవి శుభకార్యాలకు అనుకూల కాలం. వాన, చలి అంతగా ఉండక, వస్త్ర గృహ సమస్య ఇబ్బంది కలిగించక, ధాన్యలక్ష్మి ఆరు బయట విరివిగా మసలే కాలమిది. శాక పాకాలు సమృద్ధిగా, అనుకూలంగా ఉండే మాస పంచకానికి తొలిమాసం మాఘం. 'మఘం' అంటే యజ్ఞం. యజ్ఞయాగాది క్రతువులకు మాఘ మాసాన్ని శ్రేష్ఠమైనదిగా భావించే వారు. మాఘమాసం మహిమ అఘము అనే పదానికి సంస్కృతంలో పాపము అని అర్థం. మాఘము అంటే పాపాలను నశింప చేసేది అనే అర్థం. ఈ మఘాధి పత్యాన క్రతువులు జరిగే మాసం గనుక మాఘ మాసమైంది. సంవత్సరంలో పదకొండవ మాసమైన మాఘంలో గృహ నిర్మాణాలు ఆరంభిస్తే సంపత్తి కలుగగలదని మత్స్య పురాణం స్పష్ట పరుస్తున్నది. మాఘ మాసపు ఆదివారాలు మహిమాన్వితాలు. ఈ రోజులలో సూర్యపూజ చేసిన వారికి ఆరోగ్య, భోగ భాగ్యాలు కలుగుతాయని పద్మ పురాణా ధారం. కార్తీకంలో "దీపానికి" ఎంత ప్రాధాన్యత ఉందో, మాఘ మాసంలో "స్నానానికి" అంత ప్రాముఖ్య ఉంది. మకర లగ్నంలో సూర్య భగవానుడు ఉండే సమయాన స్నానం ఫలితం కోటి జన్మాల పుణ్య కార్యాలతో లభ్యం కానిదని చెపుతారు. మాఘస్నాన మహాత్మ్యాన్ని బ్రహ్మాండ పురాణం పేర్కొంటోంది. సూర్యుడు ఉదయించే సమయంలో స్నానం చేస్తే మహాపాతకాలు నశిస్తాయని నిర్ణయ సింధులో పేర్కొన బడింది.
మాఘమాసంలో ఉషఃకాల స్నానం పుణ్యప్రదం. సూర్యుడు ఉన్న మకర రాశిని బట్టి ప్రత్యూష కాలంలో సూర్యకిరణాలు ఒక ప్రత్యేక కోణంలో భూమిని చేరు తాయి. ఆ సమయంలో సూర్య కిరణాల్లో ఉండే అతినీల లోహిత, పరారుణ కిరణాల సాంద్రతల్లో మార్పులొస్తాయి. సూర్యుడు మకర రాశిగతుడు అయినప్పటి నుండి ప్రాతఃకాల స్నానాలు తప్పక చేయాలి. మాఘ మాసంలో ఉషఃకాల సమయాన నదులలో, చెరువులలో, మడుగులలో, కొలను లలో, తుదకు బావులలో స్నానం చేస్తే ప్రయాగ స్నాన ఫలితం దక్కుతుంది.




మాఘమాసంలో సూర్యుడు మకరరాశిలో ఉండే సమయంలో సూర్యోదయానికి ముందు వేడి నీటిలోనైనా ఇంట్లో స్నానం చేసిన స్నానంతోన్కైనా ఆరు సంవత్సరాల అఘమర్షణ స్నాన ఫలం లభిస్తుందని చెబుతుంటారు. బావి నీటి స్నానం పన్నెండేళ్ల పుణ్య ఫలాన్ని, తటాక స్నానం ద్విగుణం, నదీ స్నానం చాతుర్గుణం, మహానదీ స్నానం శత గుణం, గంగా స్నానం సహస్ర గుణం, త్రివేణీ సంగమ స్నానం నదీ శత గుణ ఫలాన్ని ఇస్తాయని పురాణాలు చెబుతున్నాయి.
హిందూ సంప్రదాయం ప్రకారం మాఘ మాసములో నదీస్నానము చేసి, శ్రీమన్నారాయణుని పూజిం చి, శక్తికొలది దానం చేస్తే కోటి క్రతువులు చేసినంత ఫలితం కలుగుతుంది. మాఘమాసంలో ఏ నది నీరైననూ గంగానదితో సమానం.
"గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతీ – నర్మదా సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధిం కురు".
గంగ, గోదావరి, కావేరి లాంటి పవిత్ర నదులను తలుచుకుని, పుణ్య స్నానం ఆచరించాలి. సూర్యుడికి అర్ఘ్యం ప్రదానం చేయాలి. అశక్తత చేత నిర్ణీత సమయ మందు స్నానం చేయ జాలని వారు పొద్దు పొడిచిన జాములోగా చేయాలి. చలికి వెరవ కయే, మంచు ఆవరించి ఉన్న నదీ జలాలలో, స్నానం శ్రేష్ఠమని పురా ణాలు ఘోషిస్తున్నాయి. స్నానానం తరం శివాలయాలకు వెళ్ళి, నువ్వుల నూనెతో దీపాలు వెలిగిస్తే సకల దోష పరిహారం కాలదనే విశ్వాసం. మాఘమాస అరుణోదయ స్నానం, అరుణోదయ దీపారాధనం, తిల దానం, తిల భక్షణం ఉత్కృష్ట మైనవి.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# ఎన్జీవోల నిధుల దుర్వినియోగం

## కఠినంగా అణచివేస్తోన్న కేంద్రం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి22 విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సీఆర్‌ఏ) మరింత పదను కానుంది. నిధుల దుర్వినియోగం, మతమార్పిళ్లు తదితర కారణాలతో దీనిని పటిష్టం చేస్తున్నారు. ఎన్జీవోల పనితీరు, లావాదేవీలకు సంబంధించి ఏడాదికాలంగా జరుగుతున్న సమీక్ష ఇంకా కొనసాగుతోంది. మత మార్పిళ్ళ కోసం, మత ఉద్రిక్తతల కోసం, ప్రభుత్వంపై విరుచుకుపడటం కోసం విదేశాల్లోని కొన్ని సంస్థల నుంచి ఈదేశంలోని కొన్ని ఎన్జీవోలకు భారీ విరాళాలు అందుతున్నాయంటూ నిఘావర్గాలు హెచ్చరించినట్టు సమాచారం. నిబంధనలను ఉల్లంఘిస్తున్నందుకు 20వేల ఎన్జీవోలకు కేంద్రప్రభుత్వం సంబంధిత లైసెన్సులు రద్దుచేసింది. నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిననాటినుంచి కొనసాగిన ఈ తీరుతో దేశంలో ప్రస్తుతం 13వేల ఎన్జీవోలకు మాత్రమే విదేశీ నిధులు అందుకొనే అర్హత మిగిలింది. పౌరసమాజం నుంచి కొందరు ప్రముఖులు ఖండిస్తూ ప్రకటనలు చేశారు. ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్సులు రద్దుచేయడంలోనూ, రెన్యువల్ చేయకపోవడంలోనూ అనుసరిస్తున్న పద్ధతులు పారదర్శకంగా లేనందుకు జాతీయ మానవహక్కుల సంస్థ ప్రభుత్వానికి నోటీసు కూడా జారీ చేసింది. అయితే, ప్రభుత్వం వీటన్నింటినీ బేఖాతరు చేస్తూ ముందుకు పోతున్నది. ఎఫ్‌సీఆర్‌ఏ ప్రభుత్వం చేతిలో ఉన్న అత్యంత బలమైన ఆయుధం. 1976లో ఇందిరాగాంధీ ఈ చట్టాన్ని చేసినప్పుడు అందులో రాజకీయపార్టీలూ, న్యాయమూర్తులు, ఎంపీలు ఉన్నారు. ప్రచ్ఛన్నయుద్ధ కాలం కనుక దేశీయ వ్యవహారాల్లోనూ, రాజకీయాల్లోనూ విదేశీహస్తం లేకుండా చూడడం దీని లక్ష్యం. అనంతరం ఆర్థిక సంస్కరణల పేరిట ఈ విదేశీ హస్తంతో చేతులు కలిపాం. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న బహుళజాతి సంస్థ 'వేదాంత' దేశీయ విభాగం నుంచి విరాళాలు అందుకున్నందుకు 2014లో ఢిల్లీ హైకోర్టు కాంగ్రెస్, బీజేపీలను పడచీవాట్లు పెట్టింది. ప్రభుత్వాన్నీ, ఎన్నికల సంఘాన్నీ చర్యలు తీసుకోమన్నది. చర్యలు లేకపోగా, 2010 నాటి చట్టాన్ని తమకనుగుణంగా గత ఏడాది సవరించింది. దీంతో రాజకీయ పార్టీలకు దేశీమార్గాల ద్వారా భారీగా విదేశీనిధులు అందుకొనేందుకు మార్గం సులభమైంది. ఇందిరాగాంధీ చట్టానికి కాంగ్రెస్ ప్రభుత్వం 2010లో చేసిన సవరణల కారణంగా ఎన్జీవోలపై ప్రభుత్వం విరుచుకుపడటానికి వీలు కలిగింది. జీవితకాలపు లైసెన్సు స్థానంలో ఐదేళ్ళకోమారు రెన్యువల్ చేసుకోవాలన్న నిబంధన వచ్చింది. ఇందువల్ల, ప్రభుత్వం ఇప్పుడు ఏ చర్యా తీసుకోకుండానే పదివేల లైసెన్సులను మురగ బెట్టేందుకు వీలుకలిగింది. విదేశీనిధుల్లో యాభైశాతం కంటే ఎక్కువ నిర్వహణకు వాడకూడదన్న నియమం అనేక సంస్థలను గుప్పిట్లో పెట్టుకోవడానికి వీలు కల్పించింది. ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్సుల రద్దుజాబితాలో తీస్తా సెతల్వాద్, షబ్నమ్ హాష్మీకి చెందిన సంస్థలతో పాటు ప్రముఖ న్యాయవాది ఇందిరా జైసింగ్ సంస్థ కూడా ఇటీవలే వచ్చిచేరింది.
నవ్‌సర్జన్‌ట్రస్టు విదేశాల్లో భారత ప్రభుత్వాన్ని దళిత వ్యతిరేకిగా చిత్రీకరిస్తున్నదని నిఘావర్గాలు సమాచారం ఇవ్వడంతో ఆ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతుండగా, ఆ సంస్థ ఫేస్‌బుక్ పేజీలో ఇతరులు చేసిన వ్యాఖ్యలను ప్రభుత్వం ఆధారంగా చేసుకొన్నట్టు సామాజిక కార్యకర్తల ఆరోపణ. సేకరించిన విదేశీ విరాళాల్లో యాభైశాతానికి మించిన మొత్తాన్ని సంస్థ నిర్వహణకు ఖర్చుచేసిన ఆరోపణపై ఈ నెలారంభంలో తీస్తాసెతల్వాద్‌కు చెందిన రెండు ఎన్జీవోలకూ ప్రభుత్వం ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్సులు రద్దుచేసింది. ఇవి పాలకులు అనాదిగా చేస్తున్న ఆరోపణలే తప్ప కొత్తవేమీ కాదనీ, అసలు కారణం గుజరాత్ మారణకాండ కేసుల్లో తీస్తాసెతల్వాద్ క్రియాశీలకంగా పనిచేయడమేనని ఆమె వాదన. భారతదేశపు ఎఫ్‌సీఆర్‌ఏ చట్టం అంతర్జాతీయ ప్రమాణాలకు పూర్తి భిన్నంగా, అత్యంత అమానవీయంగా ఉన్నదన్నది విమర్శ. దీనిని రద్దుచేసి ఎన్జీవోల సర్వవ్యవహారాలనూ నియంత్రించడానికి బార్‌కౌన్సిల్ తరహాలో ఒక జాతీయస్థాయి స్వతంత్ర సంస్థను ఏర్పాటు చేయాలని అంటున్నారు. మూలవాసుల సమస్యలు, పర్యావరణం సహా ప్రభుత్వాలు బేఖాతరుచేస్తున్న పలు ప్రధాన సమస్యలను స్వచ్ఛందసంస్థలే నెత్తికెత్తుకుంటున్నాయి. ప్రభుత్వ వైఖరి అనేక ప్రజాసమస్యలకు గొంతులేకుండా చేస్తుంది. కొన్ని ఎన్జీవో సంస్థలు అక్రమాలకు పాల్పడుతున్నాయన్నది వాస్తవం. అక్రమాలకు విదేశీ నిధులతో పాల్పడే వారి పీక నొక్కాల్సిందే.

# కరోనా కలకలం కవిత్వం - ఒక చారిత్రక దస్తావేజు

చిన్ననాటి నుండే చిత్రకారునిగా స్వయంప్రకాశంగా వెలుగుతూ తన చిత్రకళా ప్రదర్శనలూ ఏర్పాటు చేశాడు మిత్రుడు దాసరి నాగభూషణం. అడపాదడపా కవితలు సైతం వ్రాసేవారు. ఉన్నత విద్యాభ్యాసానంతరం అటవీ శాఖలో క్షేత్రాధికారిగా చేరి ఉపసంరక్షణాధికారి గానూ, సంరక్షణాధికారిగానూ ఉన్నత స్థాయికి ఎదిగి 2015 లో ఉద్యోగవిరమణ చేశారు. ఆ తరువాత విశ్రాంత జీవితంలో వనసం రక్షణకోసం తనవంతు సేవలు చేస్తూ, సమకాలీన సంఘటనలకూ లోకంలో జరిగే విపరీత పరిణామాలకూ ప్రాపంచిక వేదనలకూ చలిస్తూ, ప్రతిస్పందిస్తూ, తేలికైన పదాల కూర్పుతో, సులభతరమైన భాషలో, బరువైన లోతైన భావాలతో నాలుగు పాదాల కవితా ఖండికలను "కవిసంగమం" గ్రూపులో రోజు కొకటి చొప్పున అవిశ్రాంతంగా వ్రాస్తున్నారు.

ఈ క్రమంలో 2020 సంవత్సరంలో జడలు విచ్చుకుని స్వైర విహారం చేస్తూ మనుషలను బలితీసుకుంటున్న కనిపించని క్రిమి కరోనా వైరస్ పైనా అది సృష్టించిన విలయం పైనా సందర్భాను సారంగా వీరు వ్రాసిన 75 కవితల సమాహారమే ఈ "కరోనా కలకలం" కవిత్వ పుస్తకం .


కరోనా కలవరాన్ని కట్టడిచేసి అందరికీ భద్రత భరోసా నిద్దాం/కరచాలనాన్ని వదిలేసి సంస్కారపు నమస్కారాన్ని స్వాగతిద్దాం" అంటూ పిలుపు నిచ్చాడు కవి. ఇంకా ఇందులో– కరోనా వైరస్ వ్యాధి సోకుతుందన్న భయం లేకుండా తమ ప్రాణాలను పణంగా పెడుతూ ప్రజలను కాపాడుతున్న ఆసుపత్రి సిబ్బందినీ, హద్దులు దాటకుండా కరోనా కాలంలో లాఠీతో అడ్డుపెట్టి రక్షించే పోలీస్ లనూ, పరిసరాలను శుభ్రంగా ఉంచుతున్న సఫాయి శ్రామికులనూ మెచ్చుకోవడం ఉంది.

ప్రజలు నిర్లక్ష్యంగా మాస్క్ లేకుండా, భౌతిక దూరాలు పాటించకుండా స్వేచ్ఛగా తిరుగుతుంటే "ఇటలీ అనుభవాలు జూస్తే సంజైతలేదా/ ప్రాణాలు దీస్కొనుడంటే పరాస్కంగుందా/ ప్రిన్స్ చార్లెస్ ని గూడా వదిలి పెట్టలే కరోనా/ ఇండ్లల్ల ఉండడానికి మిల్ట్రీ దిగాలని కాయిషా" అంటూ తెలంగాణ యాసలో బాధ్యతగా మందలిస్తారు.

"ఫలితం జనులందరి సంక్షేమమైతే నిర్బంధమెన్నాళ్ళైతేనేం" అంటూ అర్ధరహిత చేష్టలకు ఎంతటి కఠిన శిక్షను వేసినా ఫరవాలేదంటూ "రక్తకన్నీరులను ఆపేవారి సేవలకు తలవంచి సలాం చేస్తేనేం" అంటూ వాళ్ళు "మనుషులైనా కళ్ళముందు నడయాడే దేవుళ్ళుగా కొలిస్తేనేం" అది తప్పుకాదు అంటాడు కవి. "బుడగ జీవితంలో వాయువు ఉన్నంత వరకే విలువ" అని వేదాంత ధోరణిలో నిత్య సత్యం చెబుతాడు. కరోనా వైరస్ యమ రాజు పాశంతో పాటుగా వెళ్ళినా బాగుండేది/ యమపురి లాక్ డౌన్ తో నేలమీద మారణ హోమం పూర్తిగా చల్లారేది" అని మామూలు మనిషిగా ప్రజాక్షేమాన్ని ఊహిస్తాడు కవి.

నడిచివెళ్తున్న కూలీలను దృష్టిలో ఉంచుకొని ఎండ మంటలను తగ్గించమని కవి సూర్య దేవుడిని వేడుకోవడమూ ఈ కవిత్వంలో ఉంది. "కనుచూపుకు దూరంగా ఉన్న గ్రహాలపై కాలిడిన మానవుడు/ ప్రకృతి సృష్టించిన విలయానికి తలవంచిన నిస్సహాయుడు" అని మానవుడి నిస్సహాయతనూ వర్ణిస్తే, స్వేచ్ఛ కోరుకునే మనిషీ జంతువులపై కారుణ్యాన్ని మానకూ" అంటూ "మూతి ముసుగుల పారవేత ప్రకృతికి ప్రాణాంతకం కానీకు" – అంటూ పర్యావరణ స్పృహనూ మరిచి పోవద్దంటాడు కవి.

కరోనా వైరస్ కు గురికాకుండా నిగ్రహంతో నియమాలు పాటిద్దామనీ, రెటీనాకు కనబడని జీవిని సంహరించే సమరానికి సహకరిద్దాం అంటూ "ఆచరణలో




అన్ని దేశాలకు భారతీయులందరం ఆదర్శంగా నిలుద్దాం" అని ప్రబోధిస్తాడు.

రక్తం ఏరులై పారనటువంటి కత్తులూ బరిసెలూ లేని కరోనా మారణహోమమని/ తప్పు చేయకున్నా ఖైదీల్లాగా బ్రతుకీడుస్తున్నది మానవ ప్రపంచమని/ మాటలు కరువై బంధాలు బరువై కొనసాగుతున్న బ్రతుకు చిత్రమని/ అంతం లేని నిరీక్షణలో ఆశల కొవ్వొత్తులతో అడుగులేసే ప్రజానీకమని/ కరోనా వైరస్ చాప క్రింద నీరులా కదులుతూ కాటేయనుందని/ జాతి కళ్యాణానికై నియమాలను కఠినంగా నిష్టతో ఆచరిద్దామని అంటూ ఆశావహ దృక్పదంతో వాస్తవ కవితా చిత్రంతో ఈ "కరోనా కలకలం" కవిత్వ పుస్తకాన్ని ముగిస్తాడు కవి నాగభూషణం.

ప్రముఖ కవి అన్నవరం దేవేందర్ తన పరిచ వాఖ్యలో నాగభూషణం సాహితీ వనంలో ఎదిగిన "మానవీయ కలం"అని, "కరోనా కలకలం' పుస్తకం ఒక "చారిత్రక దస్తావేజు" అని బసవరాజు వేణుగోపాల్ గారు తన ముందుమాటలో అనడం అక్షర సత్యం.

ఇట్లా దాదాపు రెండేళ్ళుగా ప్రపంచ మానవాళిని అతలాకుతలం చేస్తున్న కరోనా వైరస్ పై మనుషులు యుద్ధం చేయాల్సిందేనని ప్రబోధిస్తూ, ప్రజలకు మరిచిపోయిన మానవతా విలువలను గుర్తు చేస్తూ, కరోనాపై పోరాడుతూ ప్రజలను కాపాడుతున్న ప్రథమ శ్రేణి యోధులకు సలాం చేస్తూ, వాస్తవాలనూ తెలుపుతూ లోపాలనెత్తి చూపుతూ, ధైర్యాన్ని నూరిపోస్తూ జనహితం కోరుతూ కాలోచితంగా మిత్రుడూ చిత్రకారుడు కవి దాసరి నాగభూషణం గారు కవిత్వీకరించిన "కరోనా కలకలం" సాహిత్యాభిమానులందరూ చదవదగ్గ మంచి పుస్తకం. ఇంతేకాదు ఈ పుస్తకానికి అర్థవంతమైన ముఖ చిత్రాన్ని ఆకర్శణీయంగా స్వయంగా చిత్రించి అలంకరించారు. దీని వెల 50/– రూపాయలు. కావలసినవారు రచయిత సెల్ నంబరు 8096511200 కు సంప్రదించవచ్చు.



సమీక్షకులు,
'రఘువర్మ', జగిత్యాల.
92900 93933

# రసవత్తరంగా యూపీ ఎన్నికలు

## నేడు నాలుగో విడత పోలింగ్

## సర్వం సిద్ధం చేసిన ఎన్నికల సంఘం



లక్నో,ఫిబ్రవరి22: ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా సాగుతున్నాయి. ఇప్పటి వరకు జరిగిన మూడు దశల పోలింగ్‌లో ఎవరిది పై చేయి అన్నది అంతుపట్టకుండా ఉంది. ఈ క్రమంలో నాలుగో విడత పోలింగ్ కూడా హోరాహోరీగా సాగే అవకాశాలు ఉన్నాయి. బుధవారం నాలుగో విడతకు ఇసి పక్కాగా ఏర్పాట్లు చేసింది. కాకపోతే బీజేపీలో కొంత ఆందోళన కనిపిస్తుంటే, ఎస్పీలో మాత్రం ఉత్సాహం తొణికిసలాడుతోంది. నేడు జరగబోయే ఎన్నికలలో లఖింపూర్ ఖేరీ, ఉన్నావ్ నియోజకవర్గాలు ఉండటమే ఇందుకు కారణం. ఆ నియోజకవర్గాల ప్రజలు ఎలాంటి తీర్పునిస్తారోనన్న భయం మాత్రం బీజేపీలో ఉంది. తొమ్మిది జిల్లాలలో ఉన్న 59 నియోజకవర్గాలకు నేడు పోలింగ్ జరగబోతున్నది. కేంద్రమంత్రి అజయ్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రా దారుణానికి ఒడిగట్టింది లఖింపూర్ ఖేరీలోనే! సాగుచట్టాలకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసనలు చేపడుతున్న రైతులపైకి వాహనాలతో తొక్కించి వారి మరణానికి కారణమయ్యారు ఆశిష్ మిశ్రా.. మొన్నీమధ్యనే ఆయనకు బెయిల్ దొరికింది. ఈ సంఘటన యావత్ దేశాన్ని కదిలించింది. బీజేపీపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. మొదట్లో ఆశిష్‌పై ఎలాంటి చర్యా తీసుకోని పోలీసులు ఒత్తిళ్లు ఎక్కువవ్వడంతో ఆయనను అరెస్ట్ చేశారు. ఇక 2017లో జరిగిన ఉన్నావ్ లైంగిక దాడి కేసులో బీజేపీ ఎమ్మెల్యే కుల్‌దీప్‌సింగ్ సెంగార్ ప్రధాన దోషిగా తేలారు. ఉన్నావ్ నియోజకవర్గ ప్రజలు కూడా అప్పట్నుంచి సమయం కోసం ఎదురుచూస్తున్నారు. వారికి ఇప్పుడు టైమొచ్చింది.. సెంగార్‌పై ఉన్న తీవ్ర వ్యతిరేకత తమ పుట్టిముంచబోతున్నదన్న భయం బీజేపీలో నెలకొంది. ఈ రెండు ప్రాంతాలతో పాటు దశాబ్దాల కాలంగా కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న రాయ్‌బరేలీ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని అసెంబ్లీ స్థానాలకు కూడా రేపు పోలింగ్ జరగబోతున్నది. మొత్తంగా రేపు జరగబోయే పోలింగ్ అత్యంత ఆసక్తిని రేపుతోంది. 2017లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించింది. రేపు ఎన్నికలు జరగబోతున్న 59 స్థానాలలో బీజేపీ 51 సీట్లు గెల్చుకుంది. సమాజ్‌వాదీ పార్టీకి నాలుగు స్థానాలు, కాంగ్రెస్‌కు రెండు స్థానాలు, బహుజన్ సమాజ్ పార్టీకి రెండుస్థానాలు వచ్చాయి. బీజేపీ మిత్రపక్షం అప్నాదళ్‌కు ఒక్క సీటు వచ్చింది. ఇప్పుడు సమాజ్‌వాదీ పార్టీ 57 స్థానాలలో పోటీ చేస్తోంది. మిగిలిన రెండు స్థానాల నుంచి ఎస్పీ మిత్రపక్షమైన ఎస్బీఎస్పీ పోటీ చేస్తోంది. మరోవైపు బీజేపీ 56 స్థానాల నుంచి పోటీ చేస్తూ మిగిలిన మూడు స్థానాలను తన మిత్రపక్షం అప్నాదళ్‌కు కేటాయించింది. బహుజన్ సమాజ్‌పార్టీ, కాంగ్రెస్ పార్టీలు మొత్తం 59 స్థానాల్లోనూ పోటీ చేస్తున్నాయి. క్రితం సారి ఎన్నికల్లో తొమ్మిది జిల్లాల్లోనూ బీజేపీ హవానే కొనసాగింది. ఫిలిబిత్ జిల్లాలో ఉన్న నాలుగు స్థానాలు, లఖింపూర్‌లో ఉన్న ఎనిమిది స్థానాలు, బండాలో ఉన్న ఆరు స్థానాలు, ఫతేపూర్‌లో ఉన్న ఆరు స్థానాలు బీజేపీనే చేజిక్కించుకుంది. హర్దోయి జిల్లాలోని ఎనిమిది స్థానాలలో బీజేపీకి ఏడు సీట్లు వచ్చాయి. సీతాపూర్ జిల్లాలోని తొమ్మిది స్థానాలలో ఏడు బీజేపీకి దక్కాయి. లక్నోలని తొమ్మిది స్థానాలలో ఎనిమిదింటిని, రాయ్‌బరేలీలోని ఆరు స్థానాలలో మూడింటిని, ఉన్నావ్ జిల్లాలోని ఆరు స్థానాలలో రెండింటిని బీజేపీ గెల్చుకుంది.

# అల్లం నారాయణకు సతీ వియోగం

## సంతాపం తెలిపిన సిఎం కెసిఆర్ తదితరులు

హైదరాబాద్,ఫిబ్రవరి 22: తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ సతీమణి పద్మ కన్నుమూశారు. అనారోగ్యం కారణాలతో చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస విడిచారు. పద్మ మరణంపై సీఎం కేసీఆర్ సంతాపం ప్రకటించారు. అల్లం నారాయణను సీఎం ఫోన్‌లో పరామర్శించి, ఓదార్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో అల్లం పద్మ సేవలను గుర్తు చేశారు.

కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పద్మ మృతికి టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఉద్యమంలో ఆమె పోషించిన పాత్రను కేటీఆర్ గుర్తు చేసుకున్నారు.



అల్లం నారాయణ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అల్లం నారాయణ సతీమణి అల్లం పద్మ మృతి పట్ల స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి, సత్యవతి రాథోడ్ సంతాపం తెలిపారు. పద్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధిస్తూ వారి కుటుంబ సభ్యులకు మంత్రులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి దేవుడు మనోధైర్యం ఇవ్వాలని వారు పేర్కొన్నారు. కాగా, పద్మ 20 ఏళ్లుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. దవాఖానలో చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస విడిచారు. అల్లం పద్మ మృతికి తెలంగాణ జెఎసి ఛైర్మన్ దేవరకొండ కాళిదాస్, కో కన్వీనర్ అవ్వారు రఘులు సంతాపం ప్రకటించారు. అల్లం నారాయణకు సానుభూతి ప్రకటించారు. పలువురు జర్నలిస్టులు అ÷–లంల సార్‌కు సంతాపం ప్రకటించారు.

# మణిపూర్ అభివృద్ధికి బాటలు వేశాం

మొదటిపేజీ తరువాయి..

కొనసాగాలంటే బిజెపిమరోమారు అధికారంలోకి రావడంతప్పనిసరని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రాబోయే 25 ఏళ్లలో మణిపూర్ అభివృద్ధికి బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం పునాదులు వేసిందని చెప్పారు. కాంగ్రెస్ దశాబ్దాల పాలనలో అసమానత్వాన్నే రాష్ట్రం చవిచూ సిందని విమర్శించారు. మణిపూర్ రాష్ట్రం ఏర్పడి 50 ఏళ్లు పూర్తయిందని, దశాబ్దాల కాంగ్రెస్ ఏలుబడిలో అసమానతలే చోటుచేసుకున్నాయని అన్నారు. బీజేపీ అసాధ్యాలను సుసాధ్యం చేసిందని, మణిపూర్‌లోని ఏ ప్రాంతంలోనూ ఇప్పుడు బంద్‌లు, దిగ్బాంధాలు లేవని అన్నారు.ప్రభుత్వంలో చురుకైన భాగస్వామ్యం కోసం, ప్రభుత్వ నిర్ణయాలలో పాలుపంచుకునేందుకు యువత, ఫస్ట్ టైమ్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ అందరినీ కలుపుకొని వెళ్తూ రాష్ట్రాన్ని మార్పు దిశగా పరుగులు తీయిస్తున్నారని ప్రశంసించారు. కోవిడ్ సమయంలోనూ మణిపూర్‌లో ప్రతి ఒక్కరికీ ఉచిత వ్యాక్సిన్ అందించామని చెప్పారు. 2017 కంటే ముందే ఇలాంటి మహమ్మారి వచ్చి ఉంటే పరిస్థితి ఎలా ఉండేదని ప్రశ్నించారు. మణిపూర్‌లోని ప్రతి పది మందిలో ఏడుగురు ఉచిత రేషన్ లబ్ధి పొందుతున్నారని చెప్పారు. మణిపూర్ మహిళలు విదేశీ శక్తులపై చారిత్రక పోరాటం సాగించారని ప్రశంసించారు. ఎన్డీయే ప్రభుత్వాలు మాత్రమే మహిళల సమస్యలను అర్థం చేసుకుని, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచేందుకు పనిచేయగలవని అన్నారు. కాగా, మణిపూర్ అసెంబ్లీ ఎన్నికల తదుపరి దశ ఓటింగ్ మార్చి 5న జరుగనుంది. మార్చి 10న ఫలితాలు వెలువడతాయి. మణిపూర్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. మరో ఆరు రోజుల్లో మొదటి దశలో ఎన్నికలకు పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో బీజేపీ ప్రచారంలో జోరు పెంచింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం ఇంఫాల్‌లోని లువాంగ్‌సంగ్‌బామ్ క్రీడా మైదానంలో భారీ బహిరంగ సభకు హాజరయ్యారు. ఈ క్రమంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. ప్రధాని వస్తున్న మార్గంలో బీజేపీ మహిళా కార్యకర్తలు ఆయనకు స్వాగతం పలికారు. భారత్ మాతా కీ జై, మోదీ జీకి జై అంటూ నినాదాలు చేశారు. దీంతో ప్రధాని మోదీ? కాన్వాయ్‌లో నుంచి అక్కడున్న మహిళలకు కరచాలనం అందించారు. వారితో ముచ్చటించారు. ఈ వీడియోను ప్రధాని మోదీ ట్విట్టర్‌లో పోస్టు చేశారు. మణిపూర్‌లో విలువైన క్షణాలు.. మీ అభిమానానికి కృతజ్ఞతలు అంటూ ప్రధాని ట్యాగ్ లైన్ ఇచ్చారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాల వైరల్ అవుతోంది. ఇదిలా ఉండగా.. మణిపూర్‌లో ఫిబ్రవరి 28, మార్చి 5న రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ జరుగనుంది.



## భద్రాద్రిలో ఏప్రిల్ 2నుంచి బ్రహ్మోత్సవాలు

### 10న శ్రీసీతారామచంద్ర స్వామివారి కళ్యాణం

### మిథిలా నగరిలోనే శ్రీరామకళ్యాణం నిర్వహణ

### ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం,ఫిబ్రవరి22: భద్రాచలం శ్రీరామనవమి ముహూర్తం ఖరారైంది. ఏప్రిల్ 2 నుంచి 16 వరకు వసంత పక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని వైదిక కమిటీ నిర్ణయించింది. ఏప్రిల్ 10న శ్రీసీతారామచంద్ర స్వామివారి కళ్యాణం జరుగనుంది. ఏప్రిల్ 11న స్వామివారి పట్టాభిషేకాన్ని నిర్వహించనున్నారు. మిథిలా స్టేడియంలోనే యావన్మంది భక్తుల సమక్షంలో శ్రీరామనవమి వేడుకలు జరిగేలా వైదిక కమిటీ నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 10న శ్రీరామనవమి, 11న మహాపట్టాభిషేకంభద్రాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో వసంతపక్ష ప్రయుక్త నవాహ్నిక శ్రీరామ నవమి, తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 2నుంచి 16వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి దేవస్థానం ఈవో శివాజీకి వైదిక కమిటీ వివరాలతో కూడిన నివేదికను అందజేసింది. ఏప్రిల్ 2న శుభవృత్ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా నూతన పంచాంగ శ్రవణం, తిరువీధి సేవలు ప్రారంభమవుతాయి. ఏప్రిల్ 6న ఉత్సవమూర్తులకు విశేష స్నపనం, నవమి కల్యాణానికి అంకురారోపణం, 7న ధ్వజపటభద్రుక మండల లేఖనం, గరుదాదివాసం, 8న అగ్ని ప్రతిష్ఠ, ధ్వజారోహణం, చతుస్థానార్చనం, బేరిపూజ, దేవతాహ్వానం, బలిహరణం, 9న ఎదుర్కోలు ఉత్సవం, 10న శ్రీరామనవమి సందర్భంగా మిథిలా స్టేడియంలోని శిల్పకళాశోభిత కల్యాణ మండపంలో తిరు కల్యాణ మహోత్సవం నిర్వహించను న్నారు. సాయంత్రం శ్రీరామ పునర్వసు దీక్ష ప్రారంభం అవుతుంది. 11న శ్రీరామ పట్టాభిషేకం రాత్రి రథోత్సవం నిర్వహించ నున్నారు. 12న సదస్యం, 13న తెప్పోత్సవం, చోరోత్సవం 14న ఊంజల్ సేవ, 15న వసంతోత్సవం, 16న చక్రతీర్థం, పూర్ణాహుతి, ధ్వజావరోహణం, ద్వాదశ ప్రదక్షిణలు, ద్వాదశ ఆరాధనలు, శ్రీ పుష్పయాగంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే వసంతపక్ష ప్రయుక్త నవాహ్నిక శ్రీరామనవమి తిరుకల్యాణ మహోత్సవం ఈసారి మిథిలా స్టేడియంలోని శిల్పకళాశోభిత కల్యాణ మండపంలో నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు కసరత్తు చేపట్టారు. కరోనా వ్యాప్తి నేపథ్యంలో గత రెండేళ్లుగా శ్రీరామ నవమి, వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు అంతరంగికంగానే నిర్వహించారు. దీంతో దేవస్థానం ఊహించని విధంగా సుమారు రూ.6కోట్ల ఆదాయం కోల్పోయింది.

దీనికి తోడు ఆయా ఉత్సవాల కోసం చేసిన ఏర్పాట్ల ఖర్చులు సైతం వృథా అయ్యాయని దేవస్థానం వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో ఈసారి తప్పనిసరిగా శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణం మిథిలా స్టేడియంలోనే నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ విషయమై ఇప్పటికే జిల్లా కలెక్టర్ అనుదీప్, దేవస్థానం ఈవో బి.శివాజీతో పాటు దేవస్థానం అధికారులు చర్చించినట్లు సమాచారం. వారం రోజుల్లో నవమి ఏర్పాట్ల విషయమై ముందస్తు సమీక్ష చేసే అవకావం ఉంది. బ్రహ్మోత్సవాల కారణంగా ఏప్రిల్ 2నుంచి 16వరకు నిత్య కల్యాణాలు నిలిపి వేయనున్నారు. 6 నుంచి 16వరకు దర్బారు సేవలు నిర్వహించరు. 6నుంచి 23వరకు పవళింపు సేవలు నిలిపేస్తారు. 24నుంచి నూతన పర్యంకోత్సవం ప్రారంభం, 10న శ్రీరామ పునర్వసు దీక్ష ప్రారంభం కానుండగా మే 7న దీక్ష విరమణ, రథో త్సవం, 8న పట్టాభిషేకం నిర్వహించనున్నారు.

## పార్టీలో క్రమశిక్షణా రాహిత్యాన్ని సహించం

## కేసీఆర్‌కు రాజకీయ పతనం తప్పదు

## బండి సంజయ్ ఘాటు హెచ్చరిక

కరీంనగర్,ఫిబ్రవరి 22: పార్టీలో కట్టుతప్పితే ఎంతటివారైనా సరే వారిపై వేటు తప్పదని అసమ్మతివాదులను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ హెచ్చరించారు. కరీంనగర్ జిల్లా పదాధికారాల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అత్యంత క్రమశిక్షణ కలిగిన పార్టీ అన్నారు. అసంతృప్తి నేతల సమావేశంపై ఆయన సీరియస్ అయ్యారు.

ఎంతటి సీనియర్ నాయకులైనా పార్టీ సిద్ధాంతాలు, విధానాలకు లోబడి పనిచేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఏ పార్టీలోనైనా కొందరు నిత్య అసమ్మతి వాదులుంటారన్నారు. వారు పనిచేయరని, పనిచేసే వాళ్లపై అక్కసు గక్కడమే వారి పని అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారి గురించి పట్టించు కోవాల్సిన అవసరం లేదన్నారు. పార్టీ కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో అధికారంలోకి వచ్చే సమయమిదన్నారు. అలాంటి వాళ్ల మాటలు నమ్మి దారి తప్పితే రాజకీయ భవిష్యత్ దెబ్బతింటుందని ఆయన హెచ్చరించారు. దేశ రాజకీయాలను మారుస్తానంటూ సీఎం కేసీఆర్ కొత్త డ్రామాలు



షురూ చేసిండని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ పనైపోయిందని.. అందుకే బీజేపీపై విష ప్రచారం చేస్తున్నాడని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే హౌస్ అరెస్టులు, కేసులంటూ భయపెడతున్నారని విమర్శించారు. బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు చెప్పిన పనులు చేయవద్దని అధికారులకు అనధికారిక ఆదేశాలిస్తు న్నాడని.. బీజేపీకి పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే ఇలాంటి చిల్లర చేష్టలు చేస్తున్నాడని బండి సంజయ్ ఆరోపించారు. భవిష్యత్తులో మరిన్ని నిర్బంధాలు తప్పవన్న ఆయన.. వాటిని ఎదుర్కొనేందుకు నేతలంతా సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో రానున్నది బీజేపీ ప్రభుత్వమేనని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర నాయకత్వం తమకు ఎప్పుడూ అండగా ఉంటుందన్న ఆయన.. టీఆర్ఎస్ విమర్శలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని సూచించారు. స్థానిక సమస్యలపై ఉద్యమించడంతో పాటు కేసీఆర్ రాజ్యాంగ వ్యతిరేక వ్యాఖ్యలపై ఎక్కడికక్కడ నిలదీయాలని సూచించారు.

## పేదల సంక్షేమానికి విరాళాలు అభినందనీయం: కవిత

హైదరాబాద్,ఫిబ్రవరి22: పేదల సంక్షేమం కోసం విరాళాలు అందించేందుకు పలువురు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. నిజామాబాద్ జిల్లా వెలమ అసోసియేషన్‌కు పలువురు విరాళాలు అందించారు. హైదరాబాద్‌లోని కవిత నివాసంలో మంగళవారం నిజామాబాద్ వెలమ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిసారు. కాగా, నిజామాబాద్ వెలమ అసోసియేషన్‌కు ప్రేమ్ సాగర్ రావు రూ. కోటి, అమరవాది హరికృష్ణ రూ. 6 లక్షలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా విరాళాలు అందించిన వారిని ఎమ్మెల్సీ కవిత అభినందించారు. కార్యక్రమంలో నిజామాబాద్ వెలమ సంఘం అధ్యక్షుడు, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రాంకిషన్ రావు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.



## బీజేవైఎం ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యలపై
# సంతకాల సేకరణ

**జగిత్యాల ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో, రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షుడు భాను ప్రకాష్ పిలుపు మేరకు నిరుద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోటి సంతకాల సేకరణలో భాగంగా, జగిత్యాల పట్టణంలోని ఆర్.డి.ఓ. కార్యాలయం వద్ద కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కొండ్ర రవి తేజ, బిజెపి పట్టణ అధ్యక్షుడు వీరబత్తిని అనిల్ మాట్లాడుతూ.... ఉద్యమ సమయంలో ఉమ్మడి రాష్ట్రంలో ఆనాడు కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటికొక ఉద్యోగం వస్తుందని చెప్పి నమ్మబలికి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిరుద్యోగులను పట్టించుకున్న దాఖలాలు లేవు, ప్రత్యక్షంగా పరోక్షంగా ఇప్పటికీ జరుగుతున్న నిరుద్యోగ ఆత్మహత్యలకు కెసిఆర్ టిఆర్ఎస్ ప్రభుత్వమే కారణం, ఇకనైనా కళ్లు తెరిచి నిరుద్యోగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని బీజేవైఎం జగిత్యాల పట్టణ శాఖ డిమాండ్ చేశారు.




మాతృభాషా దినోత్సవం సందర్భంగా ప్రముఖ సినీ రచయిత వడ్డేపల్లి కృష్ణను సన్మానించిన పూర్వ గవర్నర్ సిహెచ్. విద్యాసాగర్ రావు. ప్రక్కన వైస్- ఛాన్స్ లర్ టి కిషన్ రావు, ఆంధ్రజ్యోతి సంపాదకులు కె. శ్రీనివాస్, సిబిఐ మాజీ జె.డి. లక్ష్మీనారాయణ

## ధర్నాకు తరలివెళ్లిన కరీంనగర్ జిల్లా వీఆర్ఏలు

**కరీంనగర్ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద వీఆర్ఏల మహాధర్నా కోసం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చెట్టి రవి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న వీఆర్ఏలు అందరూ హైదరాబాద్ తరలి వెళ్లారు. జిల్లా అధ్యక్షుడు చెట్టి రవి మాట్లాడుతూ.... ప్రభుత్వం వీఆర్ఏల సమస్యలు వెంటనే పరిష్కరించా




లన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నలువాల సాయికిషోర్, గాండ్ల నవీన్, మల్లేశం, అవినాష్, శ్రీనివాస్, సంపత్ వర్మ, గాజుల తిరుపతి, వెంకట్ రెడ్డి, చందన, స్వరూప, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



ఉస్మానియా విశ్వవిద్యాలయం, సైన్స్ కళాశాలల డీన్‌గా నియమితులైన ప్రొ. బాలకిషన్ ను కలిసి అభినందనలు తెలిపిన జువాలజీ పరిశోధన విద్యార్థులు పంగ రాజేశాం, కె.రాహుల్, ఆర్. నరేందర్‌లు

## శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి
### అలరించిన బంజారా మహిళల నృత్యాలు

**జనగామ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలో అంగరంగ వైభవంగా శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. బంజారాల గురువు శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 283 వ జయంతి వేడుకలను జిల్లాలో అధికారికంగా నిర్వహించారు. నెహ్రూ పార్క్ నుండి చౌరస్తా వరకు బంజారా మహిళల నృత్యాలతో మార్మోగింది. ఈ సందర్భంగా 2 వ వార్డు కౌన్సిలర్ వాంకుడోతు



అనిత మాట్లాడుతూ.... సంత్ సేవాలాల్ మహరాజ్ అహింస పాపమని, మత్తు ధూమపానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతరులకు కూడా ఆదర్శ పురుషుడయ్యారన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా సేవాలాల్ జయంతి వేడుకలను నిర్వహించడం శుభప్రదం అని అన్నారు. బంజారా సోదరులు అందరూ ఐక్యంగా ఉండి సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు.

## నాట్య నీరాజనంలో నటరాజ కళాక్షేత్రం విద్యార్థుల ప్రతిభ

**జన్నారం ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** స్నేహ ఫౌండేషన్ మంచిర్యాల ఆధ్వర్యంలో ఆన్లైన్ లో నిర్వహించిన నాట్య నీరాజనం లో మండల కేంద్రానికి చెందిన నటరాజ కళాక్షేత్రం డాన్స్ మాస్టర్ నర్మదా గౌడ్ తో పాటు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్నేహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాట్య నీరాజనం లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ



కనబరిచినందుకుగాను వండర్ బుక్ ఆఫ్ రికార్డ్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డులను అందుకున్నట్లు తెలిపారు. వారిని పలువురు అభినందించారు.

# దేశానికే తలమానికంగా మానేరు రివర్ ఫ్రంట్
### మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** కరీంనగర్ పై సీఎం కేసీఆర్ కు గల ప్రత్యేక ప్రేమకు నిదర్శనం మానేరు రివర్ ఫ్రంట్ అని, అతి త్వరలోనే ప్రాజెక్టు పట్టాలెక్క బోతుందన్నారు రాష్ట్ర బిసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్. మంగళవారం హైదరాబాద్ జలసౌధ కార్యాలయంలో ఇరిగేషన్, టూరిజం, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులతో మానేరు రివర్ ఫ్రంట్ పై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. గతంలోనే 410 కోట్లు మానేరు రివర్ ఫ్రంట్ కోసం మంజూరు అయ్యాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్దంగా ఉన్నారని, రాబోయే బడ్జెట్లో సైతం సమర్పించాల్సిన ప్రతిపాదనలపై చర్చించామన్నారు. ప్రాజెక్టులో అంతర్భాగమైన తీగలవంతెన ప్రారంభానికి సిద్దమైందన్నారు. మంత్రి గంగుల. దాదాపు పది కిలోమీటర్ల పాటు నిర్మించతలపెట్టిన ప్రాజెక్టులో మొదటి విడతగా 2.6 కిలోమీటర్ల మేర నిర్మాణాలకు సంబందించిన డీపీఆర్ పనులు పూర్తయి టెండర్లు పిలిచామని వెల్లడించారు. రిటైనింగ్ వాల్, అప్పర్ ప్రామినాడ్, లోయర్ ప్రామినాడ్ మద్య నిర్మాణాలకు సంబందించి సమావేశంలో కీలకంగా చర్చించామన్నారు. మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులో బోటింగ్, అమ్యూజ్ మెంట్ పార్కులు, వాటర్ స్పోర్ట్స్, పౌంటేన్లు, చిల్డ్రన్ పార్క్లు, కిడ్స్ ప్లే ఏరియాలు, ఆడిటోరియం, మ్యూజియం, సీనియర్ సిటిజన్ గార్డెన్స్, ఫ్లవర్ గార్డెన్లు, రాక్ గార్డెన్లు, లేజర్ షోలు, విశాలమైన లాండ్ స్కేపింగులు, ఇంకా స్పోర్ట్ ఎన్ క్లేవ్లో బాగంగా టెన్నిస్, వాలిబాల్ ఇతర స్పోర్ట్స్



కోర్టులు, ప్రాజెక్టు పొడవునా వాకింగ్, జాగింగ్ ట్రాకులతో భారత దేశానికే తలమానికంగా మానేరు రివర్ ఫ్రంట్ రూపొందిస్తున్నామన్నారు మంత్రి గంగుల కమలాకర్. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఎన్సీ మురళీధర్, టూరిజం శాఖ ఈడి శంకర్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ శివకుమార్, నాగభూషణం, కరీంనగర్ ఆర్డీవో, ఐఎన్ఐ కన్సల్టేన్సీ డైరెక్టర్ హర్ష్ గోయల్, ఇతర రాష్ట్ర, జిల్లా ఇరిగేషన్, టూరిజం, రెవెన్యూ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మార్చి 28, 29 దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె
### సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్

**కరీంనగర్ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** కరీంనగర్ పట్టణంలోని ముకుంద లాల్ మిశ్రా భవన్ లో సీఐటీయూ జిల్లా విస్తృత స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షుడు యు శ్రీనివాస్ అద్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ మార్చి 28,29 తేదీల్లో ఆఖిల భారత కార్మిక సంఘాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ ఫెడరేషన్లు సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని పిలుపు మేరకు జిల్లాలో అమలు గురించి సీఐటీయూ ఆధ్వర్యంలో విస్తృతా సమావేశం జరిగిందని తెలియ చేశారు. కార్మికులందరికీ కనీస వేతనాలు, సార్వత్రిక సామాజిక భద్రత, కాంట్రాక్ట్ కార్మికుల సర్వీసు క్రమబద్ధీకరణ, స్కీం వర్కర్లను సంబంధిత సకల ప్రయోజనాలకు అర్హులైన కార్మికులుగా గుర్తించడం వంటి డిమాండ్లను ఇందులో ఉన్నాయి. కోవిడ్ విపత్తు, తద్వారా విధించబడుతున లాక్ డౌన్, ఆంక్షలు మూలంగా జీవన ఉపాధి కోల్పోతున్న వారందరికీ ఉచిత ఆహార ధాన్యాలను సరపర చేసి ఉపశమనం కల్పించాలి. సామాన్య ప్రజలకు వినాశకరంగా మారినందున నయా ఉదారవాదం ప్రపంచవ్యాప్తంగా అప్రదిష్ట పాలయింది. అందుచేత ఈ డిమాండ్లను సాధించాలంటే దానికి ముగింపు పలకాలి. కార్మిక హక్కులను కాలరాసేందుకు, యజమానులకు అను కూలంగా పని పరిస్థితులను మార్చేందుకు ప్రయత్నాలు ముమ్మర ముమ్ముతున్నాయి. పాలక వర్గాలు తమకు అను కూలమైన నిర్ణయాలు ఎంతో వేగంగా అమలు జరు పాలని కోరుతున్నాయి. ఆ కుట్రలను నిలువరించేదుకు సిద్ధం కావాలి. అందుకు ఉమ్మడి కార్మిక ఉద్యమం బలమైన ప్రతి ఘటనకు సిద్ధం అవుతున్నాయి. జిల్లాలో



చేపట్టిన పనులను పూర్తి చేసి విజయవంతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపధ్యక్షుడు బండారి శేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి పున్నమ్ రవి, కమిటి సభ్యులు పిల్లి రవి, మల్లయ్య, మల్లారెడ్డి, ఎల్ఐసి యూనియన్ నాయకులు రాజేందర్, వామన్ రావు, ఆర్టీసీ నాయకులు శ్రీనివాస్, బిఎస్ఎన్ఎల్ నాయకులు హరీష్, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ నాయకులు కృష్ణ యాదవ్, సమ్మయ్య, భవన నిర్మాణ సంఘం నాయకులు రాజకుమారి, హమాలి సంఘం అధ్యక్షుడు రవి, మున్సిపల్, గ్రామ పంచాయితీ, స్కీమ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాంధీలో మరో అరుదైన వైద్య విభాగం
# సీ.బీ.ఆర్.ఎన్. మెడికల్ సెంటర్ ఏర్పాటుకు అడుగులు
### కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మాణం

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** పేదోడి కార్పొరేట్ ఆసుపత్రిగా పేరు గాంచిన గాంధీ ఆసుపత్రిలో మరో అరుదైన వైద్య విభాగం ఏర్పాటు కాబోతుంది. దేశంలోనే ముఖ్యమైన సీ.బీ.ఆర్.ఎన్.(కెమికల్, బయోలాజికల్, రేడియాలజికల్ అండ్ న్యూక్లియర్ మెడికల్ మేనేజ్ మెంట్) సెంటర్‌ను గాంధీఆస్పత్రి ఆవరణలో ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. యుద్ధాలు, విపత్తులు సంభవించినప్పుడు, జీవ, అణ్వాయుధాల దాడికి గురైన క్షతగాత్రులకు ఇక్కడే వైద్యసేవలు అందిస్తారు. ఈ మేరకు ఆయా కేంద్ర ప్రభుత్వ విభాగాల నుంచి గాంధీ అడ్మినిస్ట్రేషన్ విభాగానికి లిఖితపూర్వక ఆదేశాలు అందాయి. స్టేట్ హెల్త్ హయ్యర్ ఆఫీసర్లు, గాంధీ అడ్మినిస్ట్రేషన్ అధికారులు గత రెండు రోజులుగా సుదీర్ఘంగా సమీక్ష చేసి స్థల పరిశీలన పూర్తి చేశారు. డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ (డీ.ఆర్.డీ.ఓ), నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్.డీ.ఆర్.ఎఫ్) సంయుక్త పర్యవేక్షణలో సీ.బీ.ఆర్.ఎన్. సెంటర్ ఏర్పాటు కానుంది. సీ బీ ఆర్ ఎన్ సెంటర్‌ను గాంధీలో ఏర్పాటు చేయాలని 2018లోనే భావించిన కేంద్రం పలుమార్లు సంబంధిత నిపుణులను ఇక్కడికి పంపించి పలు అంశాలపై అధ్యయనం చేయించింది. డిజాస్టర్ మేనేజ్ మెంట్‌కు సంబంధించిన అన్ని రకాల వసతులు, సౌకర్యాలు, నిపుణులైన వైద్యులు, సిబ్బంది, రెండు వేల చదరపు మీటర్ల వైశాల్యం గల స్థలం అందుబాటులో ఉన్నాయని అప్పటి నిపుణుల బృందం అభిప్రాయపడి, ఈమేరకు నివేదికను కేంద్రానికి అందించింది. కోవిడ్ పాండమిక్‌తో కొంతకాలం వాయిదా పడిన సీ.బీ.ఆర్.ఎన్. సెంటర్ నిర్మాణ ప్రతిపాదనలు వైరస్ తగ్గుముఖం పట్టడంతో మళ్లీ తెరపైకి వచ్చింది. గతంలో




ప్రతిపాదించిన స్థలంలో ప్రస్తుతం మదర్ అండ్ చైల్డ్ హెల్త్ (ఎంసీహెచ్) భవన నిర్మాణం చేపట్టడంతో ఆస్పత్రి ప్రాంగణంలోని మెడికల్ షాపుల వెనుకగల వైద్యుల వాహన పార్కింగ్ స్థలంలో సీబీఆర్.ఎన్. భవనం నిర్మించేందుకు నూతనంగా ప్రతిపాదించారు. సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్ లను పార్కింగ్ కు కేటాయించి పిల్లర్ల సహాయంతో పైఅంతస్థుల్లో భవన నిర్మాణం చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులు బ్లూప్రింట్ ను రెడీ చేశారు. ఈ సందర్భంగా గాంధీ సూపరింటెండెంట్ రాజారావు మీడియాతో మాట్లాడుతూ... సీ బీ ఆర్ ఎన్ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధతను కోరుతూ ఇటీవలే కేంద్రం నుంచి లేఖ అందిందని, ప్రభుత్వంతోపాటు వైద్య ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెల్లగా, గ్రీన్ సిగ్నల్ రావడంతో అదే విషయాన్ని కేంద్రానికి లిఖితపూర్వకంగా తెలియజేశామన్నారు. రెండువేల చదరపు మీటర్ల వైశ్యాలం గల స్థలాన్ని గుర్తించి పూర్తి వివరాలు అందించామని, త్వరలోనే కేంద్ర నిపుణుల బృందం గాంధీని సందర్శించే అవకాశం ఉందని వివరించారు.

# ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు దీటుగా నిర్మిస్తాం

**కరీంనగర్ ఫిబ్రవరి 22( ప్రజామంటలు):** ప్రభుత్వ పాటశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సకల సౌకర్యాలతో నిర్మిస్తామని కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ అన్నారు. కొత్తపల్లి మండలంలో మన ఊరు, మన



బడి ప్రణాళికలో భాగంగా ఎంపికైన చింతకుంట కమాన్ పూర్, ఎలగందల్, ఆసిఫ్ నగర్ గ్రామాలను ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ జెడ్పిటిసి పిట్టల కరుణ రవీందర్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఎంఈఓ మధుసూధనాచారి తో కలిసి సందర్శించారు. ఆయా గ్రామాలలోని పాఠశాలలలో గల అవసరాలను గుర్తించి ప్రణాళికలు రూపొందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తయారుచేసి కేజీ టు పీజీ ఉచిత విద్యను అందించాలన్నదే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ధ్యేయమని, అందులో భాగంగానే మన ఊరు మన బడి కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. పాఠశాలల్లో గల అవసరాలను గుర్తించి వెంటనే వాటి నిర్మాణాలు చేపడతామని ఎంపీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి కోఆప్షన్ సాబీర్, సర్పంచులు మంజుల సమ్మయ్య జింక సంపత్, శాంతా శ్రీనివాస్ ఎంపీటీసీలు శారద లక్ష్మీ నారాయణ, తిరుపతి నాయక్, కమలమనోహర్, ఈజీఎస్ స్పందన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలి
### జడ్పీటీసీ గీకురు రవీందర్

**చిగురుమామిడి ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** చిగురు మామిడి మండల కేంద్రంలో కరీంనగర్ నుండి హుస్నాబాద్ వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు గత 6 మాసాల క్రితం వర్షాలకు రోడ్డు కోతకు గురై దాదాపు రెండు వందల మీటర్ల పొడవునా పాడై పోయింది. ఇట్టి సమస్యను గతంలోనే జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో కూడా రోడ్లు భవనాల శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కరీంనగర్ నుండి హుస్నాబాద్ రోడ్డు నిత్యం



వందలాది వాహనాలతో రద్దీగా ఉంటుంది. అంతేగాక ఊరి చివరన పెద్ద ప్రమాదకరమైన మూల మలుపు దగ్గరే రోడ్డు కోతకు గురై అతి ప్రమాదకరంగా ఉండడం వల్ల వాహన దారులకు ఇబ్బందిగా ఉండడం గాక తరుచు ఆక్సిడెంట్లకు గురవుతున్నారు. ఇట్టి విషయాన్ని రోడ్డు భవనాల శాఖ డిప్యూటీ ఇంజినీర్ రవీందర్ గారిని సంప్రదించగా ప్రతి పాదనలు పంపామని చెబుతున్నారు. కానీ పనులు మాత్రం జరగడం లేదు. తక్షణమే యుద్ధ ప్రాతిపదికన రోడ్డుకు సైడ్ బర్మ్ పోసి ప్రమాదాలను నివారించాలని ఆర్ అండ్ బి అధికారులను కోరారు.



# లంబాడీల ఆరాధ్యదైవం, శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజు జయంతి

**తరిగొప్పుల ఫిబ్రవరి22 (ప్రజామంటలు):** మండలంలో నీ శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజు లంబాడీల ఆరాధ్యదైవంగా పూజింపబడే శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజు 283 వ జయంతి వేడుకల బాగాంగా బొగు (నైవేద్యం) పెట్టి పూజించారు. ఈ సందర్భంగా భుక్యా జుంలాల్ మరియు ముడవాతు సంపత్ నాయక్ మాట్లాడుతూ.... మా లంబాడీలకు సంచార జీవనం సాగిస్తున్న వారికి స్థిర నివాసం తండాల రూపంలో జీవనోపాధి, నాటు వైద్యం, విద్యా, వృద్ధి పొంది విధంగా చూపిన మా దైవం అని తెలిపారు. ఈ వేడుకలో ఎస్.ఐ డి. నరేష్ యాదవ్, తరిగొప్పుల గ్రామ సర్పంచ్ దామెర ప్రభుదాస్, ఎంపిటిసి అర్జుల మధుసూదన్ రెడ్డి, భుక్రవి, భానోతు శంకర్, బాలాజి, సుధాకర్ రెడ్డి, వివిధ గ్రామంల నాయకులు పాల్గొన్నారు.

# తెరాస పార్టీలో చేరిన ఉప సర్పంచ్

**పెద్దపల్లి ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** రామగుండం నియోజకవర్గంలోని ఎల్కలపల్లి గ్రామ ఉప సర్పంచ్, స్వతంత్ర అభ్యర్థిగా గెల్చిన నర్సింగం, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నాయకత్వంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో తెరాస లో



చేరారు. హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం మంత్రి కొప్పుల ఉపసర్పంచ్ నర్సింగంకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ డిజిటల్ సభ్యత్వాలు

జనగామ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు): జనగామ మండలం సిద్దెంకి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము బాల మైసయ్య ఆధ్వర్యంలో డిజిటల్ సభ్యత్వాల నమోదు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ సుంకరి నిర్మల, సేవాదళ్ రాష్ట్ర ఆర్గనైజర్ సుంకరి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ సుంకరి ఉపేందర్ రెడ్డి, జనగామ మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు కొన్నె మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సేవదల్ జనగామ జిల్లా అధ్యక్షులు పారుపల్లి ప్రభాకర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా డిజిటల్ సభ్యత్వాలు చేయడం జరుగుతుందని, బూత్ వారిగా ఉన్న ఎన్రోలర్లు ప్రతి ఇంటి వెళ్లి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలనను వివరిస్తూ డిజిటల్ సభ్యత్వాల నమోదు చేయాలని తెలిపారు. జనగామ నియోజకవర్గంలో పొన్నాల లక్ష్మయ్య నాయకత్వంలో అత్యధిక సభ్యత్వాలు నమోదవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, జనగామ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు యాసిన్, గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు బీదని శివకుమార్, జంగా లక్ష్మారెడ్డి, గురజాడ కొండల్ రెడ్డి, జంగా చిన్నబాలయ్య, మాడిపెల్లి బాలయ్య, జంగా అంజిరెడ్డి, వడ్లకొండ భిక్షపతి పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ బొట్టు ఐలయ్య
# మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**జనగామ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** బచ్చన్నపేట మండలం నక్కవానిగూడెం మాజీ సర్పంచ్ బొట్టు ఐలయ్య అకాల మరణం చెందిన వార్త విన్న పొన్నాల లక్ష్మయ్య కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి అన్ని విధాల కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బొట్టు ఐలయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధర్మ సంతోష్ రెడ్డి, పొన్నాల లక్ష్మయ్య పంపించిన ఆర్థిక సహాయాన్ని బచ్చనపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంచ వెంకట్ రెడ్డి, నక్కవానిగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకూరి శ్రీనివాస్ ద్వితీయ కుటుంబ సభ్యులకు అందించారు. పరామర్శించిన వారిలో మహిళ మండల అధ్యక్షురాలు వేణు వందన, బచ్చన్నపేట



టౌన్ ప్రెసిడెంట్ మహాత్మాచారి, ఎంపీటీసి అల్వల రాధ ఎల్లయ్య, మండల కార్యదర్శులు జంగిడి రాజు, గార్లపాటి మహిపాల్ రెడ్డి, పిన్నింటి నారాయణ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఐలయ్య, చెరుకూరి శ్రీనివాస్, ఉప సర్పంచ్ కొయ్యడ శ్రీను, మాజీ ఉప సర్పంచ్, అరుకాల శ్రీనివాస్, నర్మెట్ట అంజనేయులు గౌడ్ కర్రె రాజశేఖర్, శ్యామ్ సుందర్ రెడ్డి, హరినాధ్,గున్నల శ్రీనివాస్, తలారి చంద్రయ్య, నీల పాపయ్య ఉన్నారు.

# ఘనంగా శ్రీ దేవి భూదేవి సహిత శ్రీనివాస కళ్యాణం

**జగిత్యాల ఫిబ్రవరి 21 (ప్రజామంటలు):** పట్టణంలోని కూరగాయల మార్కెట్ లో గల శ్రీ శ్రీనివాస్ ఆంజనేయ భవాని శంకర దేవాలయం లో బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు, కళ్యాణ అక్షితలు ఆశీర్వచనము అందజేశారు. వైదిక క్రతువులు అన్నారం భట్ల సాంబయ్య శర్మ, సందుగుల లక్ష్మణాచారి ఆలయ అర్చకులు మేడిపల్లి రాజన్న దంపతులు సహా అర్చకులు రుద్రాంగి శశి శర్మ, గోపాలకృష్ణ పౌండర్ ట్రస్ట్ అధ్యక్షులు లవ కుమార్, సభ్యులు గౌరిశెట్టి రాజు, మంచాల రామ్ గోపాల్, జి.ఆర్. దేశాయి, ఈ ఓ సుదర్శన్, భార్గవ్ శర్మ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుండగా ఎమ్మెల్యే సంజయ్



కుమార్, చైర్ పర్సన్ డాక్టర్ భోగ శ్రావణి ప్రవీణ్ ఆలయాన్ని సందర్శించి మూల మూర్తులను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సంప్రదాయం తో స్వామి శేష వస్త్రాలతో ఆశీర్వధించారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ.... స్వామి కళ్యాణానికి 25వేలు మున్సిపల్ పక్షాన అందజేస్తున్నామని అదే విధంగా శివరాత్రికి శివాలయాలకు సైతం అందిస్తున్నామన్నారు. కాగా మంగళవారం పూర్ణాహుతి తో పాటు శోభ యాత్రగా భక్తుల కు ఇంటి వద్దకే స్వామి వారు విచ్చేసి దర్శనమిచ్చారు. భక్తులు మంగళహారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** మండలంలోని వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం మధ్యాహ్నం పెట్రోలింగ్ చేస్తుండగా రత్నగిరి గ్రామ శివారులో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను వంగర ఎస్సై బోడ నవిత పట్టుకున్నారు. వారి తెలిపిన వివరాల ప్రకారం వీణవంక మండలం జంగలపల్లి గ్రామానికి చెందిన రెండు ఇసుక ట్రాక్టర్లు ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న విషయం తెలుసుకుని కేసు నమోదు చేశామని తెలిపారు. రేగుల తిరుపతి మరియు మర్రి రాకేష్ లకు చెందిన ఇసుక ట్రాక్టర్ లను పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించి కేస్ నమోదు చేసినట్లు తెలిపారు.

## సభ్యత్వ నమోదుపై కాంగ్రెస్ నేతల సమీక్ష

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమ అంశంపై రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఏఐసీసీ కార్యదర్శి బోసరాజు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గీతారెడ్డి, పీసీసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జి. నిరంజన్ లు మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డిని ఆయన గృహంలో కలుసుకున్నారు. ఈసందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలనివారు నిర్ణయించారు. కొన్ని టెక్నికల్ అంశాల కారణంగా ఆలస్యమైనప్పటికీ, త్వరలోనే సనత్ నగర్ సెగ్మెంట్ లోని అన్ని డివిజన్ లల్లో ప్రెసిడెంట్స్, నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్ల తో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తామని, వర్కింగ్



ప్రెసిడెంట్, మాజీ మంత్రి గీతారెడ్డి పాల్గొంటారని వారు పేర్కొన్నారు. కార్యకర్తలు కొత్త ఉత్సాహంతో పార్టీ డిజిటల్ మెంబర్ షిప్ డ్రైవ్ ను విజయవంతం చేయాలని మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## రాజారెడ్డికి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సుంకె పరామర్శ

**ధర్మపురి ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** ధర్మపురి క్షేత్రానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజరెడ్డి మృతి చెందిన సందర్భంగా మంగళ వారం పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. రాజరెడ్డి గృహానికి వెళ్ళిన పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు, నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు



లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే జగిత్యాల. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పుప్పాల శ్రీధర్, ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి వైద్యులు డాక్టర్ శ్రీనివాస్, పలువురు వైద్యులు, జర్నలిస్టులు తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు. డాక్టర్ రాజరెడ్డి సేవలను కొనియాడారు.

## జర్నలిస్టు దాసు జన్మదిన వేడుకలు

**చిగురుమామిడి ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** ఇందుర్తి లో ఘనంగా అక్షరం రిపోర్టర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్య క్రమంలో ఆంధ్రప్రభ విలేకరి గాదె రఘునాథ్ రెడ్డి, ప్రజామంటలు రిపోర్టర్ సొన్నాయిల భరత్, బిఎస్పి మండల అధ్యక్షుడు బోయినీ



బాబు, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు సందెవేనీ నగేష్, జెడ్పిటిసి అందే స్వామి, ఎంపీటీసీ అందే స్వప్న చిన్నస్వామి, రైతు సంఘం మండల అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు బందేల శ్రీనివాస్, మాజీ మండల తెరాస ఎస్సీసెల్ అధ్యక్షుడు కుట్ల చంద్రయ్య, ఉప సర్పంచ్ తోట సతీష్, ఎస్కే వహీద్, తదితరులు పాల్గొన్నారు.

## జిహాదీ గుండాల ఆగడాలు ఖండిస్తూ దిష్టిబొమ్మ దహనం

**కరీంనగర్ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** కర్ణాటక రాష్ట్రంలోని శివమొగ్గలో భజరంగ్ దల్ కార్యకర్త హర్ష ను హత్యను నిరసిస్తూ కరీంనగర్ పట్టణంలో భజరంగ్ ధల్ ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా జోనల్ కన్వీనర్ తోట ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ.... భజరంగ్ దళ్ కార్యకర్త హర్ష దేశంలో దేశద్రోహుల



కార్యక్రమాలను ఎండగడుతూ రావడం వల్ల అతన్ని హత్య చేశారని వెంటనే హత్య చేసిన దుండగులను గుర్తించి శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ దల్ జిల్లా కో కన్వీనర్ కన్నం శంకర్, నగర కన్వీనర్ గుజ్జేటి రాజేందర్, అశోక్, శ్రీనివాస్, విఠలాచారి,రాధాకృష్ణ, బీజే వైఎం కార్యదర్శి ధీరజ్, సంతోష్ శివ తదితరులు పాల్గొన్నారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి వేడుకలు

**కరీంనగర్, ఫిబ్రవరి 22( ప్రజామంటలు):** మౌలానా అబుల్ కలాం ఆజాద్ 64వ వర్ధంతి వేడుకలు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నగర అధ్యక్షుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.... భారతదేశానికి మొదటి విద్యా శాఖ మంత్రిగా పనిచేసిన అబుల్ కలాం ఆజాద్ అక్షరాస్యత తక్కువగా ఉన్న సమయంలో విద్యాపరంగా ఎన్నో



సంస్కరణలు చేపట్టి, అందరి మన్ననలు పొందారని, వారు ఆరోజు చేపట్టిన సంస్కరణల వల్లే ఈరోజు మనము అనుభవిస్తున్నాం అన్నారు.జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి తాజ్ మాట్లాడుతూ.... ఆజాద్ దేశ మొదటి విద్య శాఖ మంత్రి ఉండి పలువురు పేద విద్యార్థులకు విద్యాపరంగా చాలా సహాయ, సహకారాలు అందించారని వారి ఆశయ సాధన కోసం నేటి యువత పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి నాయకులు రహమత్ హుస్సేన్, సమద్ నవాబ్, శ్రావణ్ నాయక్, అబ్దుల్ రెహమాన్ , లింగంపల్లి బాబు, గుండాటి శ్రీనివాసరెడ్డి, విక్టర్, నిహాల్ సలీమ్ ఉద్దీన్, హాజీ, ఎండి చాంద్, మామిడి సత్యనారాయణరెడ్డి, శభాన మహమ్మద్, ఏజ్రా, ఆశిక్ మహమ్మద్, వసీం, షాహిన్ షా, కలీం, ఫిరోజ్, సుంకరి గణపతి, కలీం, కరీం, బలభద్ర శంకర్, గోపాల్ రెడ్డి, పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని దోచుకు తింటున్న కెసిఆర్

### బంగారు భారత్ భ్రమే! : పొన్నాల ఎద్దేవా



**హైదరాబాద్ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** గాంధీ భవన్ నుండి మాజీ పిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య కామెంట్స్: కెసిఆర్ మహారాష్ట్ర పర్యటన తర్వాత లీకులు తప్ప డైరెక్టుగా ఏం చెప్పలేదు. ముఖ్యమంత్రి కెసిఆర్ బంగారు భారతదేశంగా చేస్తాం అన్నట్లు వార్తలు వచ్చాయి. ఇది హాస్యాస్పదంగా ఉంది. తెలంగాణను కెసిఆర్ బంగారు తెలంగాణ చేశాడట. అందుకే ఇప్పుడు బంగారు భారతదేశం చేస్తాడట. ఇది ఎటువంటి స్టేట్మెంటో ప్రజలకు అర్థమవుతుంది. ఇంగిత జ్ఞానం లేకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతున్నాడు. ఎనిమిది సంవత్సరాల్లో ఇరిగేషన్ లో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయనటువంటి వ్యక్తి సీఎం కేసీఆర్. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి ఒక్క చుక్క నీరు కూడా ఇవ్వలేక పోయినటువంటి దయనీయ స్థితి. కాళేశ్వరంతో ఒక్క ఏకరాకైనా నీళ్ళు ఇచ్చాడా కెసిఆర్. రాష్ట్రాన్ని దోచుకు తినే వ్యక్తి బంగారు తెలంగాణ చేస్తాడా?! ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఇప్పుడు భారతదేశం వైపు చూస్తున్నాడు.

**కెసిఆర్ ప్రచారాలను ఇక ప్రజలు నమ్మరు.**

65 సంవత్సరాల్లో 70 వేల కోట్లు అప్పులు ఉంటే ఇప్పుడు కెసిఆర్ మూడు లక్షల కోట్లకు పైగా అప్పులపాలు చేసి ఏం చేశాడు. ఏ ప్రాజెక్టు లు పూర్తి చేశాడు. ఎక్కడ ఆదాయం వస్తుంది. ఒకవైపు తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా తీయించి బంగారు భారత్ అనే నినాదం తీసుకొస్తున్నాడు కేసీఆర్. కూట్లో రాయి తీయాలేని వాడు..ఏట్లో రాయి తీస్తా అన్నట్లు ఉంది. రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించింది కాక ఇప్పుడు దేశాన్ని భ్రష్టు పట్టిస్తానంటున్నాడు. ఉమ్మడి రాష్ట్రంలోనేతెలంగాణలో మొదటిసారిగా భూపాలపల్లిలో 1100 మెగా వాట్ల పవర్ ప్లాంట్లు పెట్టాం. సింగరేణిలా 1200 మేగా వాట్స్ పెట్టాం. 34 ప్రాజెక్టులను చేపట్టి 2014 వరకు 10 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ ది. ఎనిమిది ఏళ్ళలో ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్ట్/ పవర్ ప్రాజెక్ట్ కట్టించలేని కెసిఆర్.

**కేసీఆర్ థర్డ్ ఫ్రంట్ ఓ భ్రమ!**

దేశానికి నాయకత్వం వహించడానికి కేసీఆర్ కు ఉన్న బలమెంత? ఆయన అనుభవం ఎంత? కేసీఆర్ నక్క జిత్తుల మాటలకు కాలం చెల్లిపోయింది. కేసీఆర్ నిజ స్వరూపం ప్రజలకు అర్థం అవుతోంది. కెసిఆర్ పునర్నిర్మాణం అంటే నేను బంగారు తెలంగాణ అని 2014 ఏప్రిల్లో చెప్పాను అప్పటినుండి కెసిఆర్ బంగారు తెలంగాణ అని చెబుతున్నాడు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ ది. కెసిఆర్ ముఖ్యమంత్రి కాగానే ప్రపంచం లోనే పెద్ద ఇరిగేషన్ ఇంజనీర్ అయిపోయారు. ప్రపంచం లోనే పెద్ద డాక్టర్ అయిపోయారు మాస్కు వద్దని చెప్పిన కెసిఆర్, అతి తెలివి వ్యక్తి కెసిఆర్. కెసిఆర్ తనని రక్షించుకోవడం లో భాగంగా ఈ ఎత్తుగడలను చేస్తున్నాడు ఆయన నిజ స్వరూపం త్వరలోనే బయటపడుతుంది.

సైకిల్ టెర్రరిస్ట్ అంటూ మోదీ మాట్లాడటం సరికాదు. ప్రధానిగా ఉన్న వారు ఇలాంటి మాటలు మాట్లాడటమా! అమిత్షా 12వ స్టాండర్డ్ / ఇంటర్ మాట ఆయన అవగాహనకు నిదర్శనం ఎన్నికలు ఉన్నాయి కదా అని ఏది పడితే అది మాట్లాడటం ఏంటి? ఫైనాన్స్ మినిస్టర్ గొడుగుల మీద పన్ను వేయడం డైమండ్స్ మీద పన్ను తగ్గించడం బిజెపి ఏం ఆలోసిస్తున్నదో ఆలోచించండి. దేశం మీద ప్రజల మీద అవగతం లేని చేతగాని అసమర్థులు దేశాన్ని పాలిస్తున్నారు.

## హుస్నాబాద్ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ఏర్పాటు

**హుస్నాబాద్ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ స్వగృహం హనుమకొండలో హుస్నాబాద్ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రెస్ క్లబ్ గౌరవ



అధ్యక్షులుగా ఎమ్మెల్యే సతీష్ కుమార్, నియోజకవర్గ అధ్యక్షులుగా హనుమంతు, ఉపాధ్యక్షులు ఎండి. షరీఫ్, సాతురి కిష్టయ్య, అంబాల బాబు, కాశబోయిన రవి, వేల్పుల సంపత్, ఠాకూర్ నర్సింగ్, ప్రధాన కార్యదర్శి ఎండి ఆదిల్, సహాయ కార్యదర్శి రమేష్, ఫిరోజ్, కోశాధి కారి, గుర్రాల రాజేందర్రెడ్డి, మీడియా ఆర్గనైజర్ సెక్రటరీ ఠాకూర్ నర్సింగ్, కమిటీ సభ్యులు దాదాపు 50 మందితో ఏకగ్రీవ ఎన్నిక జరిగినట్లు కమిటీ సభ్యులు తెలిపారు, ఈ కమిటీకి ముఖ్య అతిథులు రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు పాల్గొన్నారు. అనంతరం ప్రెసిడెంట్ హనుమంతు మాట్లాడుతూ, విలేఖర్లకు సంక్షేమ ఫలాలు అందించుటకై కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం నుంచి ప్రతిఫలం ప్రతి ఒక్కరి బాధ్యతగా పొందే హక్కు ఉంటుందని తెలిపారు. అదే విధంగా ప్రధాన కార్యదర్శి ఎండి ఆదిల్ మాట్లాడుతూ, చిన్న పత్రిక, పెద్దపత్రిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్క విలేఖరికి ప్రభుత్వం నుంచి లబ్ధి పొందే విధంగా కృషి చేస్తానన్నారు. విలేకర్లలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రతి విలేఖరికి డబుల్ బెడ్ పొందే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏడు మండలాల విలేకరులు టీవీ5 రఘు, సాతురి కిష్టయ్య వార్త, అంబాల బాబు మన తెలంగాణ, కుమార స్వామి అక్షరం, బండి కుమారస్వామి ప్రజా వారధి, కృష్ణంరాజు మాభూమి, అశోక్ జనం సాక్షి, ఎలక్ట్రానిక్ మీడియా రమేష్ వి6, సిద్దు 10 టీవీ, చరణ్ రాజ్ సీవిఆర్, ఎండి షరీఫ్ హెచ్ 9 న్యూస్, రమణారెడ్డి ఆంధ్రప్రభ, అలుగు రమేష్ అక్షరం, ఫిరోజ్ ప్రజాజ్యోతి, రాజ్ కుమార్ వెలుగు, గుర్రాల రాజేందర్రెడ్డి తెలంగాణ కేసరి, శ్రీనాథ్ రెడ్డి తెలంగాణ తేజ, ఆర్ సి, వేల్పుల సంపత్ ప్రభంజనపథం, నాగరాజు తెలంగాణ కేసరి, మహంకాళి రమేష్ ఏపీ 29, అందే ప్రభాకర్ ఏపీ 29, కాశబోయిన రవి టీజీ 24, ఎండి ఆదిల్ జనంసాక్షి, హనుమాన్, తిరుపతి కరీంనగర్ టైమ్స్, ఎండి రఫీ జనం సాక్షి, కందుకూరి రాజు ప్రభాత దర్శిని తదితరులు పాల్గొన్నారు.

## డెవలప్‌మెంట్ పేరుతో విద్యుత్ ఛార్జీల పెంపు

### కాంగ్రెస్ పార్టీ నిరసన

**చిగురుమామిడి ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** అన్ని గ్రామములో విద్యుత్ అదనపు బిల్లులు వేసి (డెవలప్ మెంట్) చార్జీల పేరుతో బిల్లులు ఇవ్వడం జరిగింది. విడ తల వారీగా సగటు సామాన్య మధ్య తరగతి కుటుంబలపై భారం మోపడం జరుగుతుంది. మొన్నటి వరకు కరోనాతో బాధపడ్డారు. ఆ తరువాత ఒమిక్రాన్తో బాధ పడ్డారు. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలుపై అయోమయంలో ఉన్న ప్రజలపై పెనుభారం మోపుతున్నారు, కావున మేము బాధ్యత గల కాంగ్రెస్ పార్టీగా స్పందించి ప్రజల పక్షాన కొట్లాడుతాము. (డెవలప్ మెంట్) ఛార్జి అనేది అధికార పార్టీ డెవలప్ మెంట్ విద్యుత్ కంపెనీలకు కట్ బెట్టి, ఆ తరువాత అది మీ కమిషన్కె అని ప్రజలు గ్రహించి నిరసనలు తెలుపక ముందె డేవలప్ మెంట్ ఛార్జిలను ఆపాలని ప్రజల పక్షానన కోరడం జరుగుతుంది. లేనియెడల ప్రజలు తగిన గుణపాఠం చెప్ప గలరు. ఇట్టి కార్యక్రమంలో చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. కంది తిరుపతి రెడ్డి జిల్లా ఉప అధ్యక్షులు వంగర మల్లేశం. జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి, ఐ. రెడ్డి సత్యనారాయణ రెడ్డి, జిల్లా మహిళ వైస్ ప్రెసిడెంట్ ఓరుగంటి భారతి దేవి, మండల్ మైనార్టీ సెల్ అధ్యక్షులు





షాబోద్దీన్. ఎస్సి సెల్ అధ్యక్షులు దొబ్బల బిక్షపతి, మండల మహిళా అధ్యక్షురాలు పోలు స్వప్న మాజీ ఉపసర్పంచ్ సాంబారి బాబు, ఇందుర్తి, చిన్న ములకనూర్, రేకొండ, గాగిరెడ్డిపల్లి పీచుపిల్లె, గ్రామ శాఖ అధ్యక్షులు పుదారి వేణు, గంద్రతి రామన్న, బోడిగే పర్శరాములు, ఎన గందుల లక్మన్, నరాల రాజయ్య, సీనియర్ నాయకులు ఠాకూర్ నరేందర్ సింగ్ పిల్లి కొమురయ్య యూత్ అధ్యక్షులు మిట్టపల్లి ఆదర్శ్, జిల్లెల రమేష్, బోయిని వేణు, పడాల శ్రీనివాస్, చెంచేల ప్రభాకర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసిన గల్ఫ్ బాధితులు

**జగిత్యాల ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** గల్ఫ్ దేశాలలో ఏజెంట్ ల మోశాలకు గుర్తై, వివిధ కారణాలతో తిరిగి భారతదేశం రాలేని వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి సహాయం చేయడం లేదని, గత కొంత కాలంగా తెలంగాణ ప్రభుత్వంలోని ఎనరై విభాగం పనిచేయడమే లేదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించారు. జిల్లాలోని కొంతమంది గల్ఫ్ బాదితులు ఆయనను కలిసి తమ గోడు పెగడపెల్లి కి చెందిన రాములపల్లి గ్రామం ఉపాధి నిమిత్తం కొరకు సౌదీ అరేబియాకు 14 సంవత్సరాల క్రితం వెళ్ళాడు. ఇండియాకు రావాలంటే రాలేకపోతు న్నారు అని కొమురయ్య భార్య మల్లమ్మ, కుటుంబ సభ్యులు తమ ఆవేదనను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి వెల్లడించారు. మరో వ్యక్తి కురుకుంట్ల మహేందర్ 10 సంవత్సరాల క్రితం సౌదీ అరేబియాకు వెళ్లి కపిల్ మోసానికి గురి



చెప్పుకొన్నారు. ప్రభుత్వంతో సంప్రదించి, న్యాయం జరిగేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. గత కొంతకాలంగా ఉపాధి కొరకు గల్ఫ్ దేశాలకు వెళ్ళిన ఎంతోమంది, వివిధ కారణాల వల్ల స్వదేశానికి రాలేక అక్కడే నరకయాతన అనుభవిస్తున్నారని గల్ఫ్ బాధితుల సంక్షేమ సంస్థ ఛైర్మన్ షేక్ చాంద్ పాషా అన్నారు. అయి ఇండియాకు రాలేక, అక్కడే నరకయాతన పడు తున్నాడని అతని తండ్రి కురుకుంట్ల బాబు వేడుకొంటున్నాడు. నా కొడుకు ఇండియాకు రావాలంటే ఇండియన్ ఎంబసీ అధికారులు 6200 రియాళ్ళు కట్టమని అంటున్నారని, లేకపోతే నీ కర్మ అనుభవించమని అధికారులు నిర్లక్షంగా వ్యవహరించారని తెలిపాడు.



## గ్రామ పంచాయతి సిబ్బంది వేతనాలు పెంచాలి

**జనగామ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం గ్రామపంచాయతీ ఉద్యోగుల జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి నారోజు రామచంద్రం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కోశాధికారి జోగు ప్రకాష్ మాట్లాడుతూ.... తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగులను వెట్టి చాకిరీ చేయిస్తూ చాలీచాలని జీతాలు ఇస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో వివిధ శాఖల సంస్థలలో కార్పొరేషన్లలో పనిచేస్తున్న వారికి పర్మినెంటు ఉద్యోగులతోపాటు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులకు గ్రామపంచాయతీ శాఖలలో పనిచేస్తున్న సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారము గౌరవ వేతనం 22750 రూపాయలు ఇవ్వాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో జనాభా ప్రాతిపదికన కార్మికులను నియమించాలని, కారోబార్, బిల్ కలెక్టర్ కు ప్రత్యేక హోదా కల్పించి పీఎఫ్, ఈఎస్ఐ తోపాటు ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఉద్యోగి చనిపోతే దాన సంస్కారాలు నిమిత్తం 30 వేల రూపాయలు ఇవ్వాలని, వారి కుటుంబానికి ఉద్యోగం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిల్లి సిద్దయ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నరం పేట మండల అధ్యక్షులు రాయవరపు కృష్ణ, ఉమ్మడి సోనీ, అంజయ్య, కిష్టయ్య, గట్టు మల్లు, యాకమ్మ, రమేష్, మల్లేష్, హనుమంతు, శ్రీనివాస్, పి. లక్ష్మీ పాల్గొన్నారు.

బీసీ కమిషన్ చైర్మన్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన వకుళాభరణం కృష్ణ మోహనరావును అభినందిస్తున్న బీసీ కమిషన్ తొలి చైర్మన్ బి.ఎస్. రాములు



## కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపిన దళితులు

**జనగామ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** జనగామ జిల్లా పాలకుర్తి మండలం మంచుప్పుల గ్రామంలో దళితులకు భూమి విషయం న్యాయం జరగాలని చేస్తున్న దీక్షలు 70వ రోజుకు చేరుకున్నాయి. మంగళవారం కళ్ళకు గంతలు కట్టుకొని





వినూత్నరీతిలో నిరసన తెలిపారు. గ్రామానికి చెందిన దళితులకు సర్వే నంబర్ 22 లోని భూమిని, అప్పటి ప్రభుత్వం దళితులకు పట్టాలుచేసి ఇస్తే, ఆ భూమిని మంచుప్పుల పాలకులు అక్రమంగా ఎమ్మార్వో సహాయంతో సర్పంచ్, ఉపసర్పంచ్ అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకొని ఆక్రమించుకోన్నందుకు నిరసనగా దళితులు చేస్తున్న దీక్షలు చేస్తున్నారు. ఈ సందర్భంగా దీక్షా శిబిర నాయకుడు, బాధితుడు కాకర్ల రమేష్ మాట్లాడుతూ దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం, అలా ఇవ్వకుండా గతంలో గత ప్రభుత్వం ఇచ్చిన మా భూమిని పాలకులు అక్రమంగా లాకున్నారని అన్నారు. 70 రోజులుగా దీక్షలు చేస్తున్న పాలకులు గాని, అధికారులు గాని, మంత్రి గాని పట్టించుకోక పోవడం, దళితులమనే చిన్న చూపు చూస్తున్నారని, తప్పక వారికి గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళితులు బానాల వెంకన్న, డి సోమన్న, జి యాదగిరి, విజయ్, పి ఐలయ్య, కె చిన్నసోమయ్య, కె బాబు, భాస్కర్, బానాల రేణుక, కె పద్మ, కె ఎల్లమ్మ, ఇ. రేణుక, బి బాలమ్మ, కె భిక్షపతి, పి. చంద్రయ్య, పి. హృదయ పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారుల అండదండలతోనే ఇసుక మాఫియా..?

### మొగుళ్లపల్లి వాగుల నుంచి ఇసుక తరలింపు అడ్డుకట్ట వేయాలని కలెక్టర్‌కు వేడుకోలు

**జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పెద్దవాగు, చలివాగుల నుంచి ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. రెవెన్యూ అధికారుల అండదండలతోనే ఇసుక మాఫియా



ఇష్టారాజ్యంగా రాత్రింబవళ్లు తేడా లేకుండా ఇసుకను వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు. మొగుళ్లపల్లి మండల శివారులోని పెద్దవాగు చలివాగుల నుంచి ఇసుక తరలింపు అధికారుల కనుసన్నల్లోనే కొనసాగుతుందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆ వాగుల వెంబడి ఉన్న పరివాహక గ్రామాల్లోని కొందరు ఇసుకను తమ గ్రామాలకు తరలించి డంపింగ్ ఏర్పాటు చేస్తున్నారు. ఇసుక అనుమతికి ప్రభుత్వ చాలాన్ అవసరం ఉన్నప్పటికీ, అవి లేకుండానే రెవెన్యూ అధికారులు ఇష్టారాజ్యంగా ఇసుక పర్మిట్లను జారీ చేస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. డంపింగ్ చేసిన ఇసుకను యథేచ్ఛగా పట్టణాలకు తరలిస్తూ అక్రమార్జనే ధ్యేయంగా లక్షలాది రూపాయల ప్రభుత్వ సంపదను కొల్లగొడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

మండల శివారులోని వాగుల నుంచి మంగళవారం రోజున ఇసుకకు రెవెన్యూ అధికారులు ఇష్టారాజ్యంగా అనుమతులు ఇవ్వడంతో ఇసుక మాఫియా ఆగడాలకు హద్దే లేకుండా పోయిందని, ఇసుక అక్రమ రవాణాతో భూగర్భ జలాలు అడుగంటుకుపోయే ప్రమాదం ఉందని రైతులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసి.. ఇసుక మాఫియాకు సహకరిస్తున్న రెవెన్యూ అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అధికారుల బాధ్యతారాహిత్యం : ఆహూతుల ఆగ్రహం

### రసాభాసగా మారిన గ్రామ సభ

**ధర్మపురి ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధికోసం భూ సేకరణలు సంబంధించి ఏర్పాటు చేసిన గ్రామసభ రసాభాసగా మారింది. దేవస్థానం అభివృద్ధి కోసం ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ అధ్యక్షతన జగిత్యాల ఆర్డీవో మాధురి మార్గదర్శకత్వంలో, మున్సిపల్ కమిషనర్ రమేష్, వైస్ చైర్మన్





రామయ్య, దేవస్థానం సూపరింటెం డెంట్ కిరణ్ వేదికాసీనులై, తహసీల్దార్ వెంకటేశ్ నిర్వహించిన గ్రామసభలో తగిన ముందస్తు సమాచారం లేకుండా ఆఘమేఘాలపై సభ నిర్వహించిన తీరును ఆహూతులు తప్పు పట్టారు. 24 గంటల ముందైనా సమాచారం అందించ కుండా నామమాత్రంగా తెలియ చేయడంతో అందరూ రాలేక పోయారని అవేదన వ్యక్తం చేశారు. భూసేకరణ వివరాల విషయం సభకు వచ్చాక కానీ తెలియదని, సర్కులేషన్ అంతగా లేని దిన పత్రిక లో యాడ్ రూపంలో ప్రచురించిన వైనాన్ని నిరసించారు. అలాగే ప్రతిపాదిత గృహ, స్థల సేకరణ వివరాలు తహశీల్దారు, మున్సిపల్, దేవస్థానం ఎవరిని సంప్రదించాలో స్పష్టంగా చెప్పక పోవడం, అధికారుల బాధ్యతా రహితం గా ఆహూతులు వ్యాఖ్యానించారు. ముందుగా తహసీల్దార్ వెంకటేశ్, భూసేకరణ సంబంధ యాజమాన్య వివరాలను చదివి వినిపించారు. సంగన భట్ల దినేశ్, కాకెర్ల దత్తా త్రేయ, మధ్వాచారి కపిల్, ఇందారపు ఫణి భూషణ్, మధు రామశర్మ, దేవళ్ల నర్సయ్య, తేజస్వి, కొరిడే విశ్వనాథ శర్మ, బండారి లక్ష్మణ్, సంగి నర్సయ్య, రంగ గుండయ్య, పాత నటరాజ్, పాత జ్ఞానేశ్వర్ తదితరులు తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు. త్వరలో తగిన విధంగా మరో సమావేశం నిర్వహించ నున్నట్లు ఆర్డీఓ మాధురి ప్రకటించారు. పురపాలక సంఘ వైస్ చైర్మన్ రామయ్య మాట్లాడుతూ అభివృద్ధి ముఖ్య మైనా, భూ యజమానులకు ఎవరికీ ఇబ్బంది, నష్టం వాటిల్ల రాదనే మంత్రి కొప్పుల ఈశ్వర్ ఉద్దేశమని, అధికారులకు పదేపదే ఇదే విషయం చెపుతున్నారని వివరించారు.

ఆస్తులను బలవంతంగా తీసుకోవడం జరగదని, డబ్బులు ఖాతాలలో జమ చేశాకే చట్టపరంగా స్వాధీన పరచు కుంటారని తహసీల్దార్ వెంకటేశ్ వివరించారు. దేవస్థానం వారు కోరిన విధంగా తాము నిబంధనల ప్రకారమే ఆస్తులను పొందడం జరుగుతుందని, తొలి సమావేశం కేవలం సమాచారం అందించి, అభిప్రాయ సేకరణ నిర్దేశితమని, మరో రెండు సభలు నిర్వహిస్తానని, అభ్యంతరాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఆర్డీఓ మాధురి సోదాహరణంగా వివరించారు. భూ, గృహ యజమానులు అభ్యం తరాలుంటే ప్రకటన తేదీ నుండి 60 రోజుల్లో లిఖిత పూర్వకంగా సమర్పించాలని స్పష్టం చేశారు.

### టీయూడబ్ల్యూ, ఐజెయూ జగిత్యాల నియోజకవర్గ

# నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**జగిత్యాల ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోని ఎస్ ఆర్ ఎస్ పి గెస్ట్ హౌస్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ జర్నలిస్టులతో కలిసి టీయూడబ్ల్యూ ఐజెయూ జగిత్యాల ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో క్రింది జగిత్యాల ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు: జిల్లా సత్యం, ప్రధాన కార్యదర్శి: వంశీకృష్ణ రావు, సహాయ కార్యదర్శి: సిరిసిల్ల వేణు, హైదర్, వైస్ ప్రెసిడెంట్: జహీర్, మోసిక్, షఫీ, జమీర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ: చింత నరేష్, చింత లక్ష్మణ్, కోశాధికారి: ఇట్టె రాజు, సలహాదారు: ఆనంద్, కమిటీ సభ్యులు: రాజీరెడ్డి, గాజుల మహేష్, శ్రీను, నాగరాజు, శ్రీకాంత్, రఘు, సల్మాన్, శ్రవణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కరుణాకర్, కరీంనగర్ టీ యూ డబ్ల్యూజె అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్, కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు చంద్రశేఖర్, కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్‌తో పాటు జగిత్యాల సీనియర్ పాత్రికేయులు టీవీ సూర్యం, టీయూడబ్ల్యూ (ఐజెయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి బండ స్వామి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్, పాము సత్యం తదితరులు పాల్గొన్నారు.



# తొలిదశ అమరవీరుల యాదిలో....

### గన్ పార్క్ స్తూపానికి పునాది పడి నేటికి 53 ఏండ్లు

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** తొలి దశ తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమర వీరుల స్మారకార్థం నిర్మించిన అమర వీరుల స్తూపానికి మొదటి అడుగు పడి ఈనాటికి సరిగ్గా 53 ఏండ్లు అయ్యాయి. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని ముదిరాజ్ సంఘ నాయకులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. క్విట్ ఇండియా పోరాటంలో చురుకైన పాత్ర పోషించిన ముదిరాజ్ ముద్దుబిడ్డ నెల్లి లక్ష్మీనారాయణ 1969 ఏడాదిలో గన్పార్కులో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డిని దిక్కరించి, అమర వీరుల స్తూపానికి పునాది వేశారని రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు సురేశ్ ముదిరాజ్, పొట్లకాయల వెంకటేశ్వర్లు, సైదులు ముదిరాజ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.

1947-48 సంవ త్సరంలో రజాకర్లతో జరిగిన పోరాటంలో పాల్గొన్న లక్ష్మీనారాయణ 1972లో మహారాజ్ గంజ్ ఎమ్మెల్యేగా, 1969-70 కాలంలో హైదరాబాద్ మేయర్‌గా సేవలు అందించారని వారు గుర్తు చేశారు. ఇద్దరు కుమారులు, ఐదుగురు కూతుళ్ళు కలిగిన లక్ష్మీనారాయణ దీర్ఘకాలిక అనారోగ్యంతో 3మార్చి 2015లో కన్ను మూశారని వారు పేర్కొన్నారు. నెల్లి లక్ష్మీనారాయణ చేసిన సేవలకు కృతజ్ఞతలు తెలు పుతూ, ఆ మహానాయకుడికి నివాళులు అర్పించడానికి గాను బుధవారం గన్ పార్కులో నిర్వహించే కార్యక్రమానికి ముదిరాజ్ సంఘ నాయకులు, సభ్యులు, అన్ని వర్గాల ప్రజలు కదలి రావాలని వారు కోరారు.





నెల్లి లక్ష్మీనారాయణ (ఫైల్), గన్పార్కులోని అమరవీరుల స్తూపం



కరీంనగర్ జిల్లా బీసీ యువజన సంఘం జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులుగా జిల్లా కేంద్రానికి చెందిన ఎర్ర బాలకృష్ణ ను నియమించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య

## టీయూడబ్ల్యూజె - ఐజెయూ జగిత్యాల ధర్మపురి నియోజకవర్గ నూతన కార్యవర్గం

**జగిత్యాల ఫిబ్రవరి 22 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా టీయూడబ్ల్యూ ఐజెయూ జగిత్యాల జిల్లా ధర్మపురి ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం లో నూతన కార్యావర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నకొన్నారు. .అధ్యక్షులు : ఉత్తమ్ పెదన్న ప్రధాన కార్యదర్శి : బయ్య సాగర్, జాయింట్ కార్యదర్శిబీ నజీర్ పాషా. వైస్ ప్రెసిడెంట్ :కంటే ప్రశాంత్ కోశాధికారి : ముప్పట్ల రాజేందర్, కమిటీ సభ్యులు గా వడ్లూరి రవీందర్,కస్తూరి ప్రవీణ్,కంటే ప్రశాంత్,కల్యాడపు శ్రీనివాస్, శీలం రాజేష్,చల్ల గంగన్న,రాజు వినోద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కరుణాకర్, కరీంనగర్ టియుడబ్ల్యూజే అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్, కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు చంద్రశేఖర్, కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ తో జగిత్యాల జిల్లా అధ్యక్షులు జే, సురేందర్,జిల్లా కమిటీ సభ్యులు స్తభంకాడి అశోక్ తదితరులు పాల్గొన్నారు.






కర్ణాటక శివమొగ్గ జిల్లాలో భజరంగ్ దళ్ కార్యకర్త హర్ష హత్యను నిరసిస్తూ, ఆత్మ శాంతించాలని ధర్మపురి హిందు యువత ఆధ్వర్యం లో స్థానిక నంది చౌక్ వద్ద 2 నిముషాలు మౌనం పాటించి కొవ్వొత్తిలతో నివాళులు అర్పించారు.

# నిరాశకు గురిచేసిన బీమ్లా నాయక్ ట్రైలర్

### నేటి సాయంత్రం హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్

భీమ్లానాయక్'లో టైటిల్ సాంగ్ మొదలుకొని.. విడుదలైన పాటలన్నీ విశేషంగా ప్రేక్షకాదరణ పొందాయి. అంతకుమించి అంచనాలనూ పెంచేశాయి. ట్రైలర్ అంతకు మించి ఉంటుందని ఆశించారంతా. ఎన్నో అంచనాల మధ్య ఈ చిత్రం ట్రైలర్‌ను సోమవారం రాత్రి విడుదల చేశారు. ట్రైలర్‌లో డైలాగ్‌లు హీరో పవన్, విలన్ రానాల మధ్య పోరాట సన్నివేశాలు, పవర్‌ఫుల్ డైలాగ్‌లు ఉన్నాయి. చిత్ర బృందం ఊహించినట్లుగానే అతి తక్కువ సమయంలో వ్యూస్ పరంగా ట్రైలర్ రికార్డులు సృష్టించింది. అయితే ఆశించిన స్థాయిలో, అంచనాలు మించేలా ట్రైలర్ లేదనీ అభిమానులు అసంతృప్తి చెందుతున్నారు. ఎక్కడో ఏదో తగ్గిందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. పోరాట సన్నివేశాల్లో తమన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఆకుట్టకునేలా లేదనీ, త్రివిక్రమ్ స్థాయి డైలాగ్‌లు వినిపించలేదని ట్రోలింగ్ మొదలైంది.



అయితే కావాలనే ట్రైలర్‌ను సాధారణంగా కట్ చేశారని, అంచనాలు మించకుండా ఎక్కువ హడావిడి ఉండకూడదని ట్రైలర్ ఇలా తెచ్చారని టాక్ వినిపిస్తోంది. ఈ నెల 25న ప్రపంవ్యాప్తంగా ఈ చిత్రం విడుదల కానుంది. పవన్‌కల్యాణ్, రానా కీలక పాత్రధారులుగా ఈ చిత్రానికి సాగర్.కె.చంద్ర దర్శకత్వం వహించారు. త్రివిక్రమ్ మాటలు, స్క్రీన్‌ప్లే అందించారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మించారు. ఇకపోతే అందరూ ఊహించినట్లుగానే బుధవారం ప్రీ రిలిజ్ ఈవెంట్‌ను నిర్వహించ నున్నారు. హైదారాబాద్ యూసుఫ్‌గూడలోని పోలీస్ గ్రౌండ్స్‌లో బుధ వారం సాయంత్రం 6:30 గంటల నుంచి ఈ ఈవెంట్ ప్రారంభం కానుంది. ఈ వేడుకకు తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ముఖ్య అథితిగా హాజరుకానున్న విషయం తెలిసిందే. వకీల్ సాబ్ తర్వాత పవన్ నటిస్తోన్న సినిమా కావడంతో ఈ సినిమాపై సహజంగానే భారీ అంచనాలు ఉన్నాయి. ఇదిలా ఉంటే నిజానికి భీమ్లా నాయక్ ప్రీ రిలిజ్ ఈవెంట్‌ను సోమవారం నిర్వహించాల్సి ఉంది. కానీ మంత్రి గౌతమ్ రెడ్డి అకాల మరణంతో ఈవెంట్‌ను వాయిదా వేస్తూ చిత్ర యూనిట్ నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 25న సినిమా విడుదల అవుతున్న నేపథ్యంలో, ఈవెంట్‌ను నిర్వహించరన్న వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలన్నింటికీ చెక్ పెడుతూ చిత్ర యూనిట్ కాసేపటి క్రితమే ప్రీరిలిజ్ ఈవెంట్ విషయమై అధికారిక ప్రకటన వచ్చేసింది.

# బీమ్లా నాయక్ ట్రైలర్‌పై వర్మ సెటైర్లు

తాజాగా విడుదలైన పవర్ స్టార్ పవన్ కల్యాణ్, రానా దగ్గుబాటిల 'భీమ్లా నాయక్' ట్రైలర్‌పై వర్మ ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఈ ట్రైలర్ చూసిన తర్వాత ఈ సినిమాకి 'భీమ్లా నాయక్' అని కాకుండా 'డానియల్ శేఖర్' అని పెట్టాల్సింది అంటూ.. వర్మ చేసిన ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇకపోతే ఇందులో రానా పాత్ర బలంగా ఉందన్నారు. దీనిపై పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ ఫైర్ అవుతూ.. వర్మపై ఘాటుగా రియాక్ట్ అవుతున్నారు. ముఖ్యంగా పవన్ కల్యాణ్ ఈ ట్రైలర్‌లో చెప్పిన డైలాగ్‌ని వర్మకి అనుకరిస్తూ కామెంట్స్ చేస్తుండటం గమనార్హం. నిజంగానే వర్మకు అలా అనిపించిందో.. లేక పవన్ కల్యాన్ ఫ్యాన్స్‌ని ఈ టైమ్‌లో కెలికితే ఎలా ఉంటుందో చూడాలని ట్వీట్ చేశాడో తెలియదు కానీ.. పవన్ ఫ్యాన్స్ ఆగ్రహానికి వర్మ గురికాకతప్పడం లేదు. వాస్తవానికి ఈ ట్రైలర్ చూస్తుంటే పవన్-రానా ఇద్దరికీ మంచి పవర్ ఫుల్ పాత్ర పడినట్లుగా ఒకరిని మించి ఒకరు.. పోటాపోటీగా నటించినట్లుగా తెలుస్తుంది. అయితే సినిమా పేరు మాత్రం పవన్ కల్యాణ్‌నే హైలెట్



చేసేలా మేకర్స్ పెట్టారు. టైటిల్ ప్రకటన వచ్చినప్పుడే.. ఇద్దరు హీరోలు నటించే చిత్రానికి ఒక్క హీరో పేరునే టైటిల్‌గా ఎలా నిర్ణయిస్తారంటూ కొందరు కామెంట్స్ కూడా చేశారు. దానికి మేకర్స్ వివరణ కూడా ఇచ్చారు. టైటిల్ మాత్రమే అలా ఉంటుంది.. సినిమాలో మాత్రం ఇద్దరి పాత్రలు పోటాపోటీగా ఉంటాయని మేకర్స్ తెలిపారు. ఒరిజినల్‌లో కూడా హీరోలిద్దరి పేర్లు వచ్చేలా టైటిల్ ఉంటుంది. కానీ ఇక్కడ పవన్ కల్యాణ్ క్రేజ్ దృష్ట్యా మేకర్స్ 'భీమ్లా నాయక్'గా టైటిల్‌ని ఖరారు చేశారు.వర్మ విషయానికి వస్తే.. రీసెంట్‌గా కూడా ఈ సినిమాని ఉద్దేశించి వర్మ కొన్ని ట్వీట్స్ చేశారు. అల్లు అర్జున్ సినిమా పాన్ ఇండియా సినిమా అయితే.. 'భీమ్లా నాయక్' సినిమాని ఎందుకు పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయడం లేదంటూ.. పవన్ కల్యాణ్‌ని టార్గెట్ చేస్తూ.. వరసగా ట్వీట్స్ చేశారు. ఇలా ఎప్పుడూ.. తన పేరు మీడియా మాధ్యమాలలో వినబడేందుకు పవన్ కల్యాణ్ పేరుని వర్మ వాడుకుంటాడనే విషయం అందరికీ తెలిసిందే. పెద్ద అభిమానిని అంటూనే.. ఇలా తనకి అవకాశం వచ్చినప్పుడల్లా పవన్ కల్యాణ్‌ని కించపరిచేలా వర్మ ట్వీట్స్ వేస్తుంటారు. దీనికి మెగాభిమానులు రియాక్ట్ అయ్యే విధానం చూస్తూ.. హాయిగా తనకి నచ్చింది తాగుతూ.. ఎంజాయ్ చేస్తుంటాడీ ఒకప్పటి క్రియేటివ్ దర్శకుడు.

# పూరీ అంతర్జాతీయ చిత్రం..!

లైగర్ మూవీతో పాన్ ఇండియా డైరెక్టర్‌గా మారిన పూరి జగన్నాథ్ డ్రీమ్ ప్రాజెక్ట్'జనగణమన' పేరుతో మరో సినిమాను చేయనున్న సంగతి తెలిసిందే. పూరి సొంత నిర్మాణంలో తెరకెక్కనున్న ఈ సినిమాను కూడా



పాన్ ఇండియాగా అది కూడా విజయ్ దేవరకొండతోనే తీస్తున్నట్లు సమాచారం. అయితే ఈ చిత్రాల తర్వాత పూరి ఏకంగా అంతర్జాతీయ సినిమా దృష్టి సారించినట్లు టాక్ వినిపిస్తోంది. పూరి కనెక్ట్స్ నిర్మాణంలోనే ఈ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతున్నట్లు వార్తలు షికార్లు చేస్తున్నాయి. అయితే ఇప్పటికే స్క్రిప్ట్ కూడా సిద్ధమైన ఈ ఇంటర్నేషనల్? మూవీలో ఎవరు నటిస్తారనేది మాత్రం ఇంకా నైలైజ్ కాలేదు. భాషల మధ్య హద్దులు చెరపేసిన సినిమా రంగం పాన్ ఇండియాగా, అంతర్జాతీయంగా దూసుకుపోతోంది. ఈ తరుణంలో డేరింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ కొత్త చిత్రం ఎలాంటి రికార్డ్స్ బ్రేక్ చేస్తుందో చూడాలి.



### రానా తమ్ముడు

# అభిరామ్‌తో అహింస

### కొత్త ప్రాజెక్ట్ ప్రకటించిన తేజ

దర్శకుడి తేజ గురించి టాలీవుడ్ ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేదు. ఉదయ్ కిరణ్, నితిన్, నవదీప్ లాంటి యంగ్ హీరోలను తెలుగు తెరకు పరిచయం చేసిన గొప్ప డైరెక్టర్ ఆయన. ఒకప్పుడు తేజ చిత్రాలకు యమ క్రేజ్ ఉండేది. పలువురు యంగ్ హీరో,హీరోయిన్లు తేజ దర్శకత్వంలో నటించాలని ఆశ పడేవారు. అయితే ఇటీవల కాలంలో తేజను వరుస ఫ్లాపులు పలకరించాయి. చాలా కాలం తర్వాత రానాతో 'నేనే రాజు నేనే మంత్రి'మూవీ తీసి హిట్ కొట్టాడు. అయితే ఈ విజయాన్ని అలాగే కొనసాగించడంతో తేజ విఫలం ఆయ్యాడు. ఆ మూవీ తర్వాత తేజ తీసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద బోల్తా పడ్డాయి.దీంతో తేజ కాస్త విరామం తీసుకొని.. దగ్గుబాటి ఫ్యామిలీ నుంచి మరో హీరోని పరిచయం చేసేందుకు సిద్ధమయ్యాడు. రానా తమ్ముడు అభిరామ్ హీరోగా ఓ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు తేజ. ఫిబ్రవరి 22న తేజ బర్త్‌డే. ఈ సందర్భంగా ఈ చిత్రంకు సంబంధించిన ప్రీ లుక్ పోస్టర్, టైటిల్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు.ఈ సినిమాకి అహింస అనే టైటిల్‌ని ఫిక్స్ చేశారు. అభిరామ్ ముఖం కనిపించకుండా కళ్ళ వరకూ గోనె సంచితో కట్టేసి ఉండగా.. అతడి నోటి నుంచి రక్తం కారుతూ ఉండే లుక్ ఆకట్టుకుంటోంది. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ పతాకంపై తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ఆర్పీ పట్నాయక్ సంగీతం అందిస్తున్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com